# తెలంగాణ కిరణం

శుక్రవారం, ఆగష్టు 23, 2024

ప్రజల కోసం - మా అక్షరం

సంపుటి : 15 సంచిక : 98 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda





# మోదీనే రెట్టింపు అప్పులు చేశారు

## - రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

**- అదానీ వ్యవహారంపైన తేల్చాలని కోరుతూ ధర్నా - కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలు**

**- పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ - బీజేపీ పాలనలో ఈడీ ఆఫీసుల ముందు ధర్నాలు చెయ్యాల్సి వస్తుంది**

**హైదరాబాద్** అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలని ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ తో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు. పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు. 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారు. దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన ఘనత పండిట్ జవహర్ లాల్ నెహ్రూది. బ్యాంకుల జాతీయాకరణతో ఇందిరమ్మ పేదలకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారు. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మది. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన మహానేత రాజీవ్ గాంధీ. హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం ఉంది. ప్రపంచాన్ని దోచుకునేలా ఆ ఇద్దరి వ్యవహార శైలి ఉంది. దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోంది. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి.. లేకపోతే కేంద్రమే ఆమెను తొలగించాలి జరిగిన కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలి. ఎంత గొప్ప స్థానంలో ఉన్నా పార్టీ పిలుపునిస్తే పాటించాల్సిందే అందుకే నేను ముఖ్యమంత్రినైనా ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చా.దేశానికి బీజేపీ ముప్పుగా మారింది. ఈ ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడంలేదు? వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీ పై ఎందుకు మాట్లాడటంలేదు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆరెస్ అనుకూలం అనడానికి ఇది నిదర్శనం. జేపీసీపై బీఆరెస్ విధానం స్పష్టం చేయాలి. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆరెస్ నేతలు మాట్లాడుతున్నారు. మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరు.రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే. ఎవడు తొలగిస్తాడో రావాలి.. తారీఖు చెప్పాలి. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చింది. కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయంలోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. మేం తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటాం. రైతు రుణమాఫీపై బీఆరెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దు. ఈ ప్రభుత్వం ఉన్నదే మీ కోసం మీ సమస్యలను పరిష్కారం కోసం. పదేళ్లు మిమ్మల్ని దోచుకు తిన్న ఈ బీఆరెస్ దోపిడీ దొంగలను నమ్మొద్దు. పదేళ్లలో వాళ్లు ఇచ్చింది ఎంత పది నెలల్లో మేం ఇచ్చింది ఎంత చర్చకు సిద్ధం. రాజీనామా చేయాల్సి వస్తుందని హరీష్ డ్రామాలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్ కు 39లో 9 కూడా మిగలవు" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# రేషన్ కార్డుదారులకు రేవంత్ సర్కార్ శుభవార్త

**- తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ**

**- సన్నబియ్యం పంపిణీతో పాటు గోధుమలు కూడా**



**హైదరాబాద్** తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త వినిపించింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అయితే సచివాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సన్నబియ్యం పంపిణీతో పాటు రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు లాంటి కీలక విషయాలపై చర్చించారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం కచ్చితంగా ఇస్తామమని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుంచే తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రేషన్ బియ్యం దారి తప్పితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే డీలర్‌షిప్ రద్దు చేయటమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అయితే రేషన్ కార్డుదారులకు సన్నబియ్యంతో పాటు గోధుమలు కూడా ఇవ్వాలని యోచిస్తున్నట్టు తెలిపారు ఉత్తమ్. ఈ గోధుమలు బియ్యంలా పూర్తి ఉచితంగా కాకుండా సబ్సిడీతో ఇవ్వాలని సర్కార్ ఆలోచిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు తెలంగాణలో ఖాళీగా ఉన్న 1629 రేషన్ డీలర్ల భర్తీకి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఇదిలా ఉంటే ఇక తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీపై ఇప్పటికే సబ్ కమిటీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అయితే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించటంతో పాటు పాత రేషన్ కార్డుల స్థానంలోనూ నూతనంగా స్వైప్ కార్డుల తరహా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే కొత్తగా మంజూరు చేసే రేషన్ కార్డుల విషయంలో పలు నిబంధనలు పెట్టాలని ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి వార్షిక ఆదాయం లక్షన్నరగానూ మాగాణి మూడున్నర ఎకరాలు, చెలక ఏడున్నర ఎకరాలు ఉండాలని ఇక పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నవారి వార్షిక ఆదాయం 2 లక్షలు ఉన్నవారికే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్ట తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# ప్రాణాంతకంగా మారుతున్న డెంగ్యూ ఫీవర్

**- తెలంగాణలో భారీగా కేసులు**



**హైదరాబాద్** తెలంగాణలో వర్షాలతో పాటు డెంగ్యూ ఫీవర్ కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఆగస్టు నెలలో తొలి పద్దెనిమిది రోజుల్లోనే అధికారికంగా 1624 మందికి డెంగ్యూ సోకినట్లుగా నిర్ధారణ అయింది. ఇందులో సగం ఒక్క హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. తర్వాత వరంగల్‌లో డెంగ్యూ బాధితులు ఎక్కువగా ఉన్నారు. కొంత ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘటనలు నమోదవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో టెస్టులు చేయించుకోవడం వల్ల ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి డెంగ్యూ బారిన పడినా లోకల్ వైద్యం చేయించుకుంటూ ఎక్కువ సంఖ్యలో గ్రామీణులు ఉంటారని అంచనా వేస్తున్నారు. డెంగ్యూ ఫీవర్ అత్యంత ప్రమాదకరమైనది. నిర్లక్ష్యం చేస్తే ప్లేట్ లెట్స్ పడిపోవడమే కాదు అంతర్గతంగా రక్త స్రావం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌కు సరైన చికిత్స తీసుకోకపోతే అనేక సమస్యలు వస్తాయని అంటున్నారు. డెంగ్యూ సోకినప్పుడు వచ్చే హై ఫీవర్ వల్ల చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవడం సమస్యగా మారడం వంటి

2లో ▶

# అత్యాచారాలపై కఠిన చట్టం చేయండి

**- మోదీకి మమతా లేఖ**



**కోల్‌కతా** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ లేఖ రాశారు. దేశంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అత్యాచారాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ లేఖ రాశారు. ఇలాంటి తీవ్రమైన నేరాలకు పాల్పడేవారిపై వేగంగా, కఠిన చర్యలు తీసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని దీదీ సూచించారు. ఇక ఇలాంటి కేసులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి 15 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఉన్న ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో విధుల్లో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన వేళ ప్రధాని మోదీకి మమతా బెనర్జీ లేఖ రాయడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై రోజూ జరుగుతున్న లైంగిక దాడులు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కోల్‌కతాలో డాక్టర్‌పై హత్యాచార ఘటన ప్రస్తుతం దేశం మొత్తాన్ని తీవ్రంగా కుదిపేస్తున్న వేళ ప్రధాని మోదీకి దీదీ లేఖ రాయడం గమనార్హం. దేశంలో నిత్యం దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం ప్రజల్లో తీవ్ర భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతా బెనర్జీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు.దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ప్రధానికి రాసిన లేఖలో దీదీ పేర్కొన్నారు. మహిళలు ఈ సమాజంలో భద్రత, నమ్మకంతో జీవించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే

2లో ▶

### రేవంత్ - రాహుల్ మధ్య

# చాలా విభేదాలు

**- కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్** రుణమాఫీ పైన తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ పూర్తయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ పైన పోరాటం చేస్తామని గ్రామస్థాయిలో కూడా రుణమాఫీపై పోరాట కార్యక్రమాలను చేపడతామని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో చేసిన అన్ని రకాల నిరసనలు మళ్లీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతుందనుకోవడం లేదని కేటీఆర్ అన్నారు. ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లుగా ఆ పార్టీ పరిస్థితి తయారైందని అన్నారు. విలేకరులతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. "ఆరు గ్యారంటీల అమలు పైన కూడా బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుంది. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేదాకా పోరాటం కొనసాగిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వము రుణమాఫీ పేరు చెప్పి రైతులను మోసం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పింది నిజం. రైతుల ఖాతాలకు రూ. 7500 కోట్లు మాత్రమే చేరినయ్. అమలు అమలు చేయలేని చేతగానితనంతో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతుంటే మంత్రులు ఇరుక్కుపోతున్నారు. రుణమాఫీ పేరుతో ఎన్నో మీటింగ్‌లు

2లో ▶

# నిపుణులు అందించిన ప్రతి సలహాను సిసిఎల్ఏకు నివేదిస్తాం

## నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతు న్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లు పై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాల యానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ సాయిల్ రెడ్డి , టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలో ని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డిఓ స్థాయిలో ఉండాలని అన్నారు.చర్చ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై పలు సూచనలు చేశారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు.

నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు.ఈ చర్చ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసిల్దార్ లు, నిపుణులు, న్యాయవాదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం సరికాదు

- రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తాం
- పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్‌కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదు
- భూపాలపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి :** రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈరోజు గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేనివారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గుండు సున్నా వేశారని, ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో డబుల్ సున్నాలు వేస్తారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి మొత్తం మూడు విడతలతో ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ కూడా రుణమాఫీ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కౌన్సిలర్లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల :** ప్రిన్సిపాల్, టీచర్లు విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు..జిల్లా లోని వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. గురువారం రోజున వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గురుకుల పాఠశాలను జగిత్యాల ఆర్డీవో మధుసుధన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు ఈ సంధర్భంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్, టీచర్లు విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ మధు సుధన్,తహసీల్దార్, ఎంపిడిఓ, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో మంత్రి ఒక్కో మాట చెబుతున్నారు

**ఖమ్మం** రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతురుణమాఫీ ధర్నాలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, డిసిసిబి మాజీ చైర్మన్ నాగభూషణం, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఏ నిబంధన లేకుండా 2 లక్షలు రుణమాఫీ చేస్తామని పచ్చి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. ఎన్నికలప్పుడు ముందే రెండు లక్షలు రుణం తీసుకోండి అన్నాడు. 8నెలలు గడిచినా అతీగతీ లేదు. ఆగస్టు 15 లోపల మాఫీ చేస్తామని దేవుళ్ళమీద ఒట్టు పెట్టి,మోసం చేశాడు రేవంత్ రెడ్డి. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పూర్తి రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామని మా నాయకుడు హరీష్ రావు అన్నాడు. ఆమాటకు కట్టుబడి ఉన్నాం. ఒక్కో మంత్రి ఒక్కో మాట చెప్తున్నారని అన్నారు. 31 వేల కోట్లు ఇస్తామని చెప్పి రైతులకు 17 వేల కోట్లు ఇచ్చారు. రైతు బంధు ఇచ్చిన కేసీఆర్ ఇన్ని సాకులు చెప్పాడా. ఏ రైతు డబ్బులు ఆ రైతు ఎకౌంట్లో వేశాడు కదా . 8నెలల్లో సాంకేతిక లోపాలు ఎందుకు సరి చేయలేదు. బ్యాంకు అధికారులు ఇచ్చిన నివేధికనే కదా ఫైనల్. వాళ్ళు ఇచ్చిన నివేదిక ప్రకారం మాఫీ చేయొచ్చు కదా. మీరు రుణమాఫీ ఎంతో కొంత చేసి కూడా అపవాదు మూట గట్టుకున్నారు. మీ తప్పులే మమ్మల్ని రోడ్లపై ధర్నాకు ఉసిగొల్పాయి. రైతు భరోసా 15వేలు దేవుడు ఎరుగు కానీ ముందు రైతు బంధు10 వేలు ఇవ్వండి. రైతు భరోసాకు కూడా ఇవే షరతులు వర్తిస్తాయట. రైతులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పాలన కోతల పాలన కరెంట్ కోత,రుణమాఫీ కోత,రైతు భరోసా కోత. మమ్మల్ని జైల్ లో వేసుకున్నా తగ్గేది లేదు. ఉద్యమాలు చేసి వచ్చిన వాళ్ళం. దెబ్బలు,కేసులు,జైళ్ళు మాకు కొత్తేం కాదు. కేసీఆర్ ను చావమని శాపనార్థాలు చేస్తుండు.రైతులకోసం చస్తాం. మళ్ళీ అధికారంలోకి వస్తాం, భూకంపం సృష్టిస్తాం. 420 హామీలలో 4 హామీలు కూడా అమలు చేయలేదు. విక్రమార్కుడు సినిమాలో సగం గుండు కొట్టినట్టు చేస్తుండు రేవంత్. ఖమ్మం పట్టణంలోని తెలంగాణ తల్లివిగ్రహానికి కూడా కనీస సౌకర్యాలు లేవు. జయజయహే గీతాన్ని తుస్సు మనిపించారు. ఎవరన్నా ఆ గేయాన్ని పాడుతున్నారా. కాంగ్రెస్ పాలకులు చరిత్రను వక్రీకరిస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్ తో ఏర్పాటు చేసిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం. సెంటిమెంటుతో ఆడుకోవద్దు రేవంతని అన్నారు.

## కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు

# బిఆర్ఎస్ పార్టీ ధర్నా

- రైతులను మోసం చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ హామీలు నిలబెట్టుకోవాలి...
- భవిష్యత్తులో ఆందోళనలు తప్పవు
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



సూర్యాపేట జిల్లా, ఆగస్టు 22: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ,ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు గురువారం కోదాడ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని వారు సూచించారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీయే కానీ చేతల పార్టీ కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, తోగరు రమేష్, నల్ల భూపాల్ రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, చిమ్మిరియాల రమేష్, నయీమ్, అబీదర్ నాయుడు, మాదాల ఉపేందర్, కర్ల సుందర్ బాబు, మామిడి రామారావు , పొట్ట కిరణ్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, తాళ్లూరు అన్ శ్రీను ,చారి ,అంబాల రాంబాబు, పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారుతున్న డెంగ్యూ ఫీవర్

ఇబ్బందులు వస్తాయి. బాడీలో సోడియం , పొటాషియం వంటివి తగ్గిపోవడానికి కారణం అవుతాయి. ఇప్పటికే ఇతర సమస్యలు ఉంటే పెద్ద ఎత్తున డెంగ్యూ ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు.తెలంగాణలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 4100 కేసులు నమోదయ్యాయి. సగానికి పైగా హైదరాబాద్‌లోనే రికార్డవుతున్నాయి. ప్రతీ సారి వర్షాకాలం సమయంలోనే ఎక్కువగా ఈ కేసులు నమోదవుతాయి. అందుకే డెంగ్యూ సీజన్ గా కూడా చెబుతూంటారు. అందుకే జ్వరం వచ్చినప్పుడు వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి మామూలు జ్వరమే అని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య పరంగా అనే సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. డెంగ్యూ పూర్తిగా దోమ కాటు వల్లనే వస్తుంది. డెంగ్యూ కు కారణం అయ్యే దోమ మోకాళ్ల లోపు ఎత్తులో మాత్రమే ఉంటుంది. అంత కంటే కిందనే కుడుతుందని చెబుతున్నారు. అందుకే వర్షాకాలం ఇళ్లలో ఎక్కడా నీటి చెలమలు లేకుండా చూసుకోవాలి. అన్నీశుభ్రంగా ఉంచుకోవాలి. అంతే కాదు ఖచ్చితంగా దోమల నివారణకు ఏదో ఒకటి ఉపయోగించాలని సలహాలిస్తున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అంటున్నారు. సాధారణంగా జ్వరం వస్తుంది పోతుంది కానీ డెంగ్యూ ఫీవర్ వస్తే చాలా తీసుకుపోతుంది డబ్బు, ఆరోగ్యం సహా అన్నీ. అందుకే ఈ జ్వరం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సలహాలిస్తున్నారు.

# అత్యాచారాలపై కఠిన చట్టం చేయండి

ఉందని ఆ లేఖలో మమతా బెనర్జీ ప్రస్తావించారు. ఇలాంటి అరాచకాలకు చరమగీతం పాడేందుకు చర్యలు తీసుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. ఇలాంటి అత్యంత హేయమైన నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం ఒక కఠిన చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా తక్షణమే ఈ కేసులను వేగంగా విచారణ జరిపేందుకు ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బెంగాల్ ముఖ్యమంత్రి కోరారు. ఇలాంటి దారుణమైన కేసుల్లో 15 రోజుల్లోనే విచారణ ముగిసేలా చూడాలని ఆమె ప్రధానికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ - రాహుల్ మధ్య చాలా విభేదాలు

పెట్టి ఇన్ని నెలల తమాషా తర్వాత రైతుబంధు రెండు విడతల్లో రూ. 7500 కోట్లు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రం అప్పుల పైన రేవంత్ రెడ్డి సర్కార్ అసత్యాలు, దుష్ప్రచారాలు చేస్తోంది. జీతభత్యాలు లాంటి కచ్చితమైన ఖర్చులు పోను రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లేస్ స్టేట్ గా ఉంది. 2014 లో 300 కోట్లు రెవెన్యూ సర్ ప్లేస్ ఉంటే 2023 లో రూ. 5900 కోట్లు సర్ ప్లేస్ గా వారికి ఇచ్చాం. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం సీఎం, మంత్రులు అప్పులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కేవలం ప్రజా అంశాల నుంచి దృష్టి మరలించేందుకే సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నాడు. రైతు రుణమాఫీ పైన అబద్దాలు చెప్పినందుకు ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆగస్టు 15లోగా ఎలాగు రుణమాఫీ చేయలేదు. కనీసం ఎప్పటిలోగా చేస్తారో అదైనా ముఖ్యమంత్రి చెప్పాలి. రైతు భరోసాను ఎప్పటిలోగా రైతుల ఖాతాలో వేస్తారో కూడా చెప్పాలి. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి మధ్య చాలా విభేదాలు ఉన్నాయి. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి ప్రధానితో పాటు అనేక అంశాలపై విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. అదానీ సంస్థల అక్రమాలపైన హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని మేము ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాం. 10 సంవత్సరాల పాటు మా మెడ మీద కత్తిపెట్టినా సరే అదానీని రాష్ట్రంలోకి రానివ్వలేదు. ప్రధాని విద్యుత్ మీటర్లను, అదానీ బొగ్గును తెలంగాణలోకి రానియ్యలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, తెలంగాణలో అదానీ వ్యాపారాలు చేస్తున్నారు. 12,400 కోట్ల రూపాయల మేరకు అదానీతో పెట్టుబడులకు సంబంధించి రేవంత్ రెడ్డి స్వయంగా ఎంఓయూ కుదుర్చుకున్నాడు. అసలు అదానీ మంచివాడా చెడ్డవాడా అనే విషయాన్ని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు కూర్చొని తేల్చుకొని తమ అభిప్రాయం చెప్పాలి. తెలంగాణ తల్లి అంటే తెలంగాణ జాతికి సంబంధించిన అస్తిత్వానికి ప్రతీక. అద్భుతంగా కట్టుకున్న సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలన్నది తెలంగాణ ప్రజల ఆకాంక్ష. రాహుల్ గాంధీ అయ్య విగ్రహం పెట్టి రాహుల్ గాంధీ దగ్గర మార్కులు కొట్టేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని నేను కూడా అనవచ్చు. రేవంత్ రెడ్డి తన పార్టీ నాయకుల దగ్గర మార్కులు వేయించుకోవడానికి తెలంగాణ జాతి మొత్తాన్ని అవమానిస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి రేవంత్ రెడ్డికి ఉన్న సమస్య ఏమిటి? అంజయ్యను అవమానించిన రాజీవ్ గాంధీ విగ్రహం అంజయ్య పార్క్ ముందు పెట్టడంలో అంతర్యం ఏమిటి? గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఎంత దరిద్రంగా ఉంటదో.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి లాంటి తెలంగాణ ద్రోహి పెడితే అంతే దారుణంగా ఉంటుంది. కాంగ్రెస్ నాయకులు ఇదే అహంకారంతో మాట్లాడితే మేము అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి పథకం పేరును కచ్చితంగా మారుస్తాం. 9 నెలలలో రేవంత్ రెడ్డి సాధించిన గొప్ప విజయం ఢిల్లీకి 20 సార్లు పోయిరావడం. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇతర ప్రాంత వ్యక్తి అభిషేక్ మను సింఘ్వీని పంపారు. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అన్ని పదవులను తెలంగాణేతరులకు అప్పజెప్పుతుంది. అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ కోసం కొట్లాడుతాడు అని ముఖ్యమంత్రి అంటే మరి తెలంగాణ నుంచి ఎంపికైనా ఎనిమిది మంది ఎంపీలు గాడిదలు కాస్తారా? మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం ఇస్తామని చెప్పి మోసం చేసి అభిషేక్ మను సింఘ్వీ కి ఇచ్చారు" అని కేటీఆర్ అన్నారు.

# "పిఎం కుసుం" పై అవగాహనా సదస్సు





**జమ్మికుంట, ఆగస్టు 22 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట కేవికే నందు, గురువారం రోజున, పిఎం కుసుం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా, భాను శ్యాం ఎన్ఎస్ఎఫ్ఐ నుండి అతిదిగా వచ్చి, కుసుం పథకాన్ని వివరించారు. ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజనను, భారత ప్రభుత్వం మార్చి 2019లో రైతుల ఆదాయాన్ని పెంచడానికి, మరియు సాగునీటి వనరులను అందించడానికి మరియు వ్యవసాయ రంగాన్ని డీజీలైజేషన్ చేయడానికి ప్రారంభించింది. ఈ పథకం యొక్క ప్రయోజనాన్ని పొందడానికి, రైతులు సాగు కోసం సోలార్ నీటి పారుదల పంపులను అమర్చాలి. ఈ పథకం కింద, భారత ప్రభుత్వం రైతుకు సోలార్ ఇరిగేషన్ వ్యవస్థాపించిన పంపుల మొత్తం ఖర్చు పై 60% సబ్సిడీని అందిస్తుంది. పథకం యొక్క లక్ష్యం, నీటిపారుదల కోసం డీజిల్ పై ఆధారపడటాన్ని తగ్గించండి. సోలార్ పంపుల వాడకం ద్వారా, నీటిపారుదల ఖర్చును తగ్గించండి. రైతులకు నీరు, ఇంధన భద్రత కల్పించాలి. కాలుష్యాన్ని తగ్గించండి. భారత ప్రభుత్వం యొక్క పిఎం-కుసుం పథకం 3.5 మిలియన్లకు పైగా, రైతులకు స్వచ్ఛమైన శక్తిని అందించడానికి, ప్రపంచంలోనే అతి పెద్ద కార్యక్రమాలలో ఒకటి. ఇది వ్యవసాయ పంపులను సోలార్ రైజ్ చేస్తుంది మరియు రైతులకు 10 జీడబ్ల్యు పంపిణీ చేయబడిన సోలార్ ప్రాజెక్టులను అందిస్తుంది. 340.35 బిలియన్ల ఆర్థిక సహాయం ద్వారా డిసెంబర్ 31, 2022 నాటికి 30.8 జీడబ్ల్యు సౌర సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని పథకం యోచిస్తోంది. పథకం మూడు భాగాలుగా విభజించబడింది. భాగం ఎ: గ్రిడ్-కనెక్ట్ చేయబడిన గ్రౌండ్-మౌంటెడ్ సోలార్ పవర్ ప్లాంట్‌లను (2 ఎండబ్ల్యు వరకు) ఇన్‌స్టాల్ చేయండి, ఇది మొత్తం 10 జీడబ్ల్యు సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. భాగం బి: 1.75 మిలియన్ స్వతంత్ర సోలార్ పంపులను వ్యవస్థాపించండి. కాంపోనెంట్ సి : 1 మిలియన్ గ్రిడ్-కనెక్ట్ చేసిన వ్యవసాయ పంపులను సోలార్ రైజ్ చేయండి. కుసుం పథకంలోని అన్ని భాగాలు కలిపి 30.80 జీడబ్ల్యు అదనపు సౌర సామర్థ్యం యొక్క సంస్థాపనకు మద్దతునిస్తాయి. కుసుమ్ యోజన కింద, సోలార్ పంపులను వ్యవస్థాపించడానికి రైతులు, పంచాయతీలు మరియు సహకార సంఘాల సమూహం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకంలో చేర్చబడిన మొత్తం ఖర్చును, మూడు వర్గాలుగా విభజించారు. ఇందులో ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుంది. %ళి 4 ౦% ప్రభుత్వం రైతులకు 60% సబ్సిడీని అందిస్తుంది. మరియు ఖర్చులో 30% ప్రభుత్వం రుణం రూపంలో ఇస్తుంది. ప్రాజెక్టు మొత్తం వ్యయంలో రైతులు 10% మాత్రమే చెల్లించాలి. సోలార్ ప్యానెళ్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను రైతులు విక్రయించుకోవచ్చు. కరెంటు అమ్మడం ద్వారా వచ్చిన డబ్బును కొత్త వ్యాపారాలు ప్రారంభించవచ్చు. కరీంనగర్ డీఎం సందీప్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించబడింది. కోటి కుటుంబాలకు సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు, 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు, ఈ పథకం కింద రూ.75,021 కోట్లు కేటాయించారు. దీని ద్వారా ప్రజలు 78,000 రూపాయల వరకు సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద మీరు మీ ఇంటి పైకప్పుల పై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చుకోవడానికి 40శాతం వరకు సబ్సిడీని క్లెయిమ్ చేయవచ్చును అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కేవికె ప్రదాన కార్యదర్శి విజయ గోపాల్ రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎన్ వెంకటేశ్వర్ రావు, ప్రోగ్రాం ఇంచార్జ్ ఉద్యాన శాస్త్రవేత్త జి వేణు గోపాల్, మిగతా కేవికే సిబ్బంది రైతులు 60 మంది పాల్గొన్నారు.

# రుణమాఫీ పై భగ్గుమన్న హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధర్నాకి పిలుపు
- అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో, బైఠాయింపు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు





**హుజురాబాద్, ఆగస్టు 22 (తెలంగాణ కిరణం విలేఖరి) :** రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, ప్రభుత్వం పై బీఆర్ఎస్ భగ్గుమంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు, హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద, గురువారం రోజున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు, రైతులు నినాదాలు చేస్తూ, అంబేద్కర్ చౌరస్తా చేరుకున్నారు. అనంతరం రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు ధర్నా కొనసాగిస్తున్న వారిని వ్యాన్ ఎక్కించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఆగస్టు 15 వరకు, 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పి, కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. హరీష్ రావు 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తానని చెప్పారని, దానిని గమనించాలని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో 100% రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి, 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ, 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. రైతు రుణమాఫీ 46% మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని, వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, సోషల్ మీడియా నాయకురాలు పావని గౌడ్, కౌన్సిలర్లు, నాయకులతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండు రోజులుగా.. "నీళ్లు రాలేదు"

- ఇబ్బందులు పడ్డ ఆలేరు పట్టణ వాసులు



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో బుధవారం, గురువారం రెండు రోజులుగా కొలనుపాక రోడ్డు ప్రాంతంలో ( 1,12,వార్డులు మరికొన్ని ప్రాంతాలలో ఆలేరు పట్టణ మున్సిపల్ నల్లా నీళ్లు రాక ఆలేరుపట్టణ మున్సిపల్ ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంపై బుధవారం ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యను ఫోన్ లో సంప్రదించగా నీటి పైప్ పగిలి పోయిందని దానిని రిపేర్ చేయిస్తా మని అన్నారు. వార్డు కౌన్సిలర్ కూడా అదే విషయం చెప్పారు గురువారం నీళ్లు వస్తాయని అన్నారు. గురువారం మళ్ళీ నీళ్లు రాకపోయే సరికి మళ్ళీ వారిని సంప్రదించగా నీటి ట్యాంకర్లు పంపిస్తామని చెప్పారు. క్రమబద్ధంగా పంపిణీ చేయకపోవడంతో ట్యాంకర్ల తో పంపిణీ చేసిన నీళ్లు కొంతమందికే అందాయి. మళ్ళీ పరిస్థితి వివరించడంతో శుక్రవారం నల్లానీళ్లు వస్తాయని తెలిపారు.

# ఘనంగా సినీ హీరో "మెగాస్టార్" చిరంజీవి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 22 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా, జమ్మికుంట లోని శ్రీ సత్య సాయి దివ్యంగుల ప్రత్యేక పాఠశాలలో, మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో, పిల్లలకి స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా, పాఠశాల ఆవరణంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది. మరియు చిరంజీవి ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రత్యేకంగా గణపతి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అభిమాన సంఘాల ప్రతినిధులు నంపెల్లి రవి, కనవేన నాగరాజు, రాచపల్లి ప్రశాంత్, సముద్రాల సంపత్, రాచపల్లి చింటూ, పులవెన రవి కుమార్, రంజిత్, ప్రణయ్, వినయ్, అజయ్, శ్రీకాంత్, చిరంజీవి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజా బహదూర్ వెంకట రామారెడ్డి "కృషి"

- సమాజానికి అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయి
- ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి









**కరీంనగర్, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** గొప్ప దేశభక్తుడు సేవాకర్త ప్రజానాయకుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన కృషి, సమాజానికి అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆర్బివిఆర్ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి అన్నారు. గురువారం ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ముందుగల ఆయన విగ్రహానికి 155 వ జయంతి సందర్భంగా పూలదండలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నరహరి జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి స్వాతంత్ర సమరయోధుడిగా హైదరాబాద్ మొట్టమొదటి కోత్వాల్ గా ప్రజల కోసం పనిచేసిన నేతగా తన జీవితాన్ని దేశం ప్రజల సేవలో అంకితం చేశారని అన్నారు ఆయన చేసిన సేవలు ముఖ్యంగా విద్యారంగంలో తెలుగు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని నరహరి జగ్గారెడ్డి అన్నారు విద్యా మందిరాలను స్థాపించడం విద్యా బోధనలను ప్రజల దగ్గరకు తీసుకు రావడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని జగ్గారెడ్డి అన్నారు ఆయన తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ప్రజల సంక్షేమం కోసం ఆరాటపడ్డారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన జయంతిని జరుపుకోవడం ఆయన ఆశయాలను నిలబెట్టడానికి మనం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు ఆయన చూపించిన మార్గంలో అడుగులు వేయడానికి సిద్ధపడాలని నరహరి జగ్గారెడ్డి సూచించారు. తెలంగాణ వైతాళికుడు రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి 155వ జయంతి ఉత్సవాలను ఆర్బివిఆర్ఆర్ బీఇడీ కళాశాలలో సైతం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన పేద రెడ్డి విద్యార్థులకు ఉపకార వేతనాలు రూపాయలు ఒక్కొక్కరికి 10వేల చొప్పున పంపిణీ చేశారు . ఈ ఉపకారవేతనాలను ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు సీనియర్ డాక్టర్ శ్రీలత మోహన్ రెడ్డి ఐదుగురికి, అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి ఐదుగురికి, ఆర్ బి వి ఆర్ ఆర్ విజ్ఞాన పరిషత్ తరుపున 19 మందికి ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విధ్యా సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి పాల్గొనగా, రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గా రెడ్డి కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి కోశాధికారి కాసర్ల మధూకర్ రెడ్డి , పెండ్యాల కేశవ రెడ్డి, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కాంతాల సత్యనారాయణ, ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ జాలి శ్రీనివాస్ రెడ్డి ,బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల సుదర్శన్ రెడ్డి, రెడ్డి,ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి , సంయుక్త కార్యదర్శులు దాసరి రాం రెడ్డి, , ధ్యావ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కంది అశోక్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు చుక్క రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, చింతిరెడ్డి రమణ రెడ్డి, గుజ్జుల రేష్మ , వేముల సుదర్శన్ రెడ్డి , బిరెడ్డి కరుణాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# నూతన సినిమా పోస్టర్ విడుదల కార్యక్రమ ఆహ్వాన పత్రిక అందించిన బన్నీ అశ్వంత్ బృందం

- కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత "డాక్టర్. వంగపల్లి అంజయ్య స్వామి"

**హైదరాబాద్, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** ఈనెల 25వ తేదిన హైదరాబాదులోని ఫిలింనగర్ సొసైటీ రామానాయుడు బిల్డింగులో జరగబోయే నూతన సినిమా పోస్టర్ విడుదల కార్యక్రమానికి ఐ వి ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల ఫౌండేషన్ అధినేత టీపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు అందించారు. శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్స్ బృంద సభ్యులు. సినిమా డైరెక్టర్ బన్నీ అశ్వంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సినీ నిర్మాతలు లయన్ సామా శ్రీధర్ గుప్తా, సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ , గౌరీశెట్టి శ్రీనివాస్ గుప్తా, వెంకట్ నాయుడు, జూనియర్ నటుడు సామా నరేష్, వై శశాంక్ గౌడ్, ప్రముఖ కవి దాచేపల్లి దేవేందర్ గుప్తా , ఐవిఎఫ్ నాయకులు గుండా శ్రీనివాస్, బెలిదే రవి కుమార్ , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ఈడి కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** ఏఐసీసీ పిలుపు మేరకు అదానీ మెగా కుంభకోణం పై జాయింట్ పార్లమెంటరీ కమిషన్ (జెపిసి) వేసి విచారణ జరిపించి దోషులను చట్టపరంగా శిక్షించి అదే విధంగా సెబి చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఈడి కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ , మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. జ్యోత్స్న శివారెడ్డి, పున్నా రెడ్డి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజవర్గం నుండి డివిజన్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం "చైతన్య యాత్ర"



**వేములవాడ, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** ఈ నెల 22, గురువారం రోజున జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య వేములవాడ నృత్య కళానికేతను ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 25వ తేదీన ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలోని సిరిసిల్ల వేములవాడ జగిత్యాల కరీంనగర్, పెద్దపల్లి, మంథని, గోదావరి ఖనిలో జరుగు చైతన్యా యాత్ర ఉద్యమ కారులో మేధావులు విద్యావేత్తలు కవులు రచయితలు కళాకారులు ఉద్యమ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉదయం 10 గంటలకు అలాగే వేములవాడ తిప్పాపూర్ బస్టాండులో10: 45 నిమిషాలకు తెలంగాణ తల్లివిగ్రహం వద్ద ఉద్యమకారులకు స్వాగతం పలుకుతూ పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాజన్న దర్శనంఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా ఉద్యమ కారుల ఆత్మీయ గాన సన్మానం గోడ పత్రికను ఆవిష్కరణ జరుగును చైతన్య యాత్ర మొదలయి రాజన్న దర్శనం చేసుకొని తరువాత వేములవాడ పట్టణంలోని సి.నారాయణ రెడ్డి కళ మందిరం నందు ముగుస్తుంది తెలంగాణ ఉద్యమకాలపురం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ గణ సన్మానం గోడపత్రిక ఆవిష్కరణ జరుగును వచ్చేనెల సెప్టెంబర్ 27 శుక్రవారం ఉదయం11 గంటలకు సికింద్రాబాద్ లోని హరిహర కళభవన్ నందు జరుగు కార్యక్రమంలో విజయవంతం చేయగలరని కోరుచున్నాము ఇందులో పాల్గొన్న కళా సంస్థ న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ కళా సమస్త సలహాదారులు బొజ్జ కనకయ్య జిల్లా సమైక్య గౌరవాధ్యక్షులు బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు సావన పల్లి శ్రీనివాసు జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య జిల్లా సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య గౌరవ అధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు నృత్య కళ నీకేతన్ మన్వాడ లక్ష్మి నారాయణ సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ గాయకులు వెదురే రవి గౌడు మామిళ్ళ సత్తయ్య చిలుముల రమేష్ చారి అన్నారపు హరీష్ గరిగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**- విస్తృత ప్రచారం చేస్తున్న ఐ ఎల్ పి ఎ నాయకత్వం**

**- బార్ అసోసియేషన్లలో పోస్టర్ ఆవిష్కరణ**

**- సూర్యాపేట, తుంగతుర్తి, తొర్రూరు, మహబూబాబాద్ కోర్టుల్లో ప్రచారం**




**సూర్యాపేట, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** బి.సి హక్కుల కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బి.సి న్యాయవాదులు పోరాడాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పొన్నం దేవరాజ్ గౌడ్, సాయిని నరేందర్, మాధవ కృష్ణ, బిక్షమయ్య, పూస మల్లేష్ లు పిలుపునిచ్చారు. బి.సి హక్కుల సాధన ఉద్యమంలో బి.సి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. గురువారం సూర్యపేట జిల్లా సూర్యాపేట, తుంగతుర్తి, హుజూరునగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మహబూబబాద్ కోర్టులలో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సూర్యపేట బార్ అసోసియేషన్ లో బార్ ప్రధానకార్యదర్శి డి మల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బి.సి ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బి.సి జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బి.సి లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వీగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన, చట్టసభల్లో బి.సి వాటా సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన - ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు - సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బి.సి ఓటర్ల బానిసత్వం - పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వాడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్, మాజీ అడ్వకేట్ జనరల్ బి ఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ యాదవ్, బి శంకర్, బార్ అసోసియేషన్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, హై కోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ లాంటి ప్రముఖులు ఈ సదస్సులో బి.సి ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన తుంగతుర్తి కోర్టులో మంగళవారం జరిగిన సమావేశంలో వారు సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. బి.సి సమాజానికున్న ప్రధాన సమస్యలైన కుల జనగణన, దామాషా ప్రకారం వాటా, మహిళా రిజర్వేషన్లలో బి.సి కోటా, చట్టసభల్లో వాటా, రాజకీయాల్లో వాటా అంశాలపై ప్రముఖులైన వకులాభరణం కృష్ణమోహవ్, ప్రొఫెసర్ సింహాద్రి, కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, పూనే సీనియర్ న్యాయవాది వాసంతి నల్వాడ, మధ్యప్రదేశ్ కు చెందిన వినాయక్ ప్రసాద్ షా లు ఈ సదస్సులో పాల్గొని విలువైన సందేశాన్ని అందిస్తారని తెలిపారు. ఒబిసి న్యాయవాదులను ఒబిసి సమాజానికి అనుసంధానం చేయడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని, బి.సి సమస్యల పట్ల బి.సి న్యాయవాదులకు అవగాహన పెంచడం వల్ల మెజార్టీ పీడిత సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. పాలకవర్గాలు ఉద్దేశపూర్వకంగా మెజార్టీ సమాజానికి అన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని, అత్యున్నత న్యాయ వ్యవస్థ కూడా బహుజన సమాజానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. బహుజన న్యాయవాదులు బహుజన సమాజం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబబాద్ జిల్లా తొర్రూరు కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. వేల ఏండ్లుగా ఉత్పత్తి, శ్రమలో కీలకపాత్ర పోషిస్తూ సమాజ మనుగడ కోసం ఎంతో కృషి చేస్తున్న బి.సి సమాజం నేడు అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతుందని, ప్రత్యేకించి కీలక రంగమైన జుడీషరీలో బి.సి లకు సముచిత వాటా దక్కడం లేదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధన కోసం జరిగే పోరాటంలో బి.సి న్యాయవాదులతో పాటు ఇతర రంగాల్లో ఎదిగిన బి.సి లు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సామాజికన్యాయ సమరంలో బహుజన న్యాయవాదులను భాగస్వాములను చేసి సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించడమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహబూ బబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టులో సీనియర్ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం గత 60 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా పాలక వర్గాలు స్పందించడం లేదని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా, స్వేచ్ఛ, సమానత్వం కోసం రాజ్యాంగం వ్రాసుకు న్నా 90 శాతం ప్రజలకు ఇంకా న్యాయం జరగడం లేదని అన్నారు. సామాజిక న్యాయ సమరంలో బి.సి సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మహబూబబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, పుల్లూరి కిష్టయ్య, కె ఆనంద్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కారింగుల జయపాల్, గౌస్, మందుల శ్రీనివాస్, ఎస్ సునీత, జయకృష్ణ, మున్న, తొర్రూరు బార్ అసోసియేన్ అధ్యక్షులు కల్వల ప్రవీణ్ రాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సైదులు, ఏ జి పి బండపల్లి వెంకన్న, సీనియర్ న్యాయ వాదులు వల్లపు మహేష్, ప్రేమ్ చందర్, రఘురాం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లాలు, శ్రీనివాస్, విజయ, పల్లవి, వెంకటేశ్వర్లు, తుంగతుర్తి బార్ అసోసియే షన్ కోశాధికారి బి ప్రతాప్, బార్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, న్యాయవాదులు కుంభం రణధీర్, వంగాల నాగరాజు, వేణురాజ్, సూర్యా పేట జిల్లా నాయవాదులు హస్సేన్, రేగటి శంకరయ్య, వి సత్యనారాయణ పిళ్ళై, కాకి రాంరెడ్డి, కొంపెల్లి లింగయ్య, కోక రంజిత్ కుమార్, బి అనిల్, ఎల్ సుభాషిణి, చందన, అశోక్, అనిల్ కుమార్, సుధాకర్, పరమేష్, బాగాల నరసింహ, బి వెంకట్ రత్నం, ఎ.వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆద్వర్యంలో 60వ రోజు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 60వ రోజు కాసారపు అభిషేక్ గారి జన్మదినన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శ్రన్షాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించా ల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి కాసారపు అభిషేక్ తోట రాజేష్, తోట రాము, ముంజ సందీప్, బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు,

## కష్ట జీవుల బతుకులను ఆగం చేస్తున్న బుల్డోజర్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర**



**(గోదావరిఖని) ఆగస్టు 22 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కక్ష్యా పూరిత రాజకీయాలు చేస్తున్నారని, రామగుండం కార్పోరేషన్ పరిధిలో సుమారు 250 పైచీలుకు ఫ్లెక్సీ బోర్డులను అకారణంగా తీసివేసి సుమారు 200 మంది ఉపాధికి తీవ్ర నష్టం కలిగించడం జరిగిందని, రామగుండం కార్పోరేషన్ లో సుమారు10 ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు ఉండగా, వాటి యజమానులు అప్పులు చేసి, బ్యాంకులలో లోన్లు తీసుకొని అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారని, కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనాలోచిత చర్యల వలన వారి వద్ద పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది, కనీసం షాపులకు కిరాయిలు కట్టలేక పోతున్నారు. బ్యాంకు ఈఎంఐ లు, అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైవేలపైన ఫ్లెక్సీ బోర్డులను తొలగించినప్పుడు, హైవేలకు వంద మీటర్ల దూరంలో వైన్స్ షాపులు, బార్ షాపులు ఉండాలనే ఆదేశాలను కూడా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాటించాలని, హైవేలపైన ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఉండకూడదు, కానీ రామగుండం కార్పోరేషన్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి, వైన్స్, బార్ల వలన నిత్యం ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. వాటిని వదిలివేసి ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కష్ట జీవుల బతుకులపైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుల్డోజర్ తోలుతున్నాడని, రామగుండం కార్పోరేషన్ కు ప్రతి సంవత్సరం సుమారు నలభై లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కార్పోరేషన్ ఆదాయానికి గండి పడుతుందని, ఫ్లెక్సీ షాపు యజమానులు భయభ్రాంతులను గురవుతున్నారని, వారు అప్పులపాలై ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, దానికి భాద్యత ఎమ్మెల్యే వహిస్తాడా? వారి కుటుంబం రోడ్డున పడితే ఆ భాద్యత ఎమ్మెల్యే తీసుకుంటాడా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మొదటగా హైవేలపైన ఉన్న వైన్స్, బార్లను తొలగించాలని, వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, తీసివేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేపించాలని, ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీ షాపు యజమానులకు అండగా ఉంటుందని, ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్ కుమార్, కోట శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, అర్కుటి పద్మ, దేశబత్తుల రజిత, గుంటి విజయలక్ష్మీ, బద్రి లక్ష్మీ, మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రుణమాఫీ

**- ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ నూర్ మహమ్మద్**



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం) :** ఉండవల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు ప్రకటించడంతో ఆయా బ్యాంకులో రైతులతో క్రిక్కిరిసి పోయాయి. ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు లో రెండు లక్షల వరకు రుణమాఫీ విడుదల కాగా బ్యాంక్ పరిధిలో మొత్తం 1700 మంది రైతులకు వర్తిస్తుందని బ్యాంక్ మేనేజర్ నూర్ మహమ్మద్ తెలిపారు. ఈ నెలాఖరులోపు రుణమాఫీ అందరూ రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ మాధురి, క్యాషియర్ సుమలత,రైతులకు ఎప్పటికప్పుడు సహకరిస్తూ పనులు చేస్తున్నారు.

## తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్

**- బిఆర్ఎస్ పార్టీ**



**తంగళ్ళపల్లి, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీలను 8నెలలుగా గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ సకాలంలో చేయలేకపోవడం పట్ల రైతులు రోడ్డుపైన నిరసన వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ పైన రైతులకు తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సకాలంలో అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రాటెక్ సిమెంట్ టెక్నికల్ మొబైల్ ల్యాబ్ వాహనం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్





**ఇల్లందకుంట, ఆగస్టు 22 (తెలంగాణ కిరణం విలేఖరి) :** గురువారం రోజున, ఇల్లంతకుంట దేవస్థానంలో, అల్ట్రాటెక్ సిమెంట్ టెక్నికల్ మొబైల్ ల్యాబ్ వాహనం ప్రారంభించిన జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో, అల్ట్రాటెక్ టెక్నికల్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ నందిక శ్రీనివాస్ రావు, మహాలక్ష్మి ఐరన్ హార్డ్వేర్ రామడుగు రవీందర్ రావు, మార్కెటింగ్ ఆఫీసర్ ముఖేష్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీకాంత్, కుమార్, మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మేస్త్రీలు భూపతి, రమేష్, మురళి, రాజయ్య, కుమార్ జమ్మికుంట, ఇల్లందకుంట సంబంధించిన మేస్త్రీలు పాల్గొన్నారు.

## అదాని మెగా కుంభకోణంపై విచారణ జరపాలి

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**



**(గోదావరిఖని) ఆగస్టు 22 తెలంగాణ కిరణం విలేకరి:** అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఆధాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలి, సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలి, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి, దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో హైదరాబాద్ లోని గన్ పార్క్ నుండి చేపట్టిన భారీ నిరసన ర్యాలీ లో పాల్గొని అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మరియు మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ.డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

## 9 డివిజన్ బంజారా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న "బిజెపి నేతలు"




**కరీంనగర్, ఆగస్టు 22, (తెలంగాణ కిరణం విలేకరి):** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ లో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాల్లో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బంజారా తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న సోదర సోదరీమణులందరికీ బిజెపి పక్షాన శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక నేత రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి శివానందం, మాసం గణేష్, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, తనకు సాయి కృష్ణ , అనిల్ నాయక్ 9వ డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో.. "ఉక్కిరిబిక్కిరి"

**- రాత్రంతా నిద్ర లేక జనం జాగారం**

**- ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ చేసుకున్న ఏ ఈ లైన్మెన్.**



**పెబ్బేరు ,ఆగస్టు 22, (తెలంగాణ కిరణం):** పొద్ద స్థానం చేను పనో లేక కూలి పనులు చేసు కుని అలసిపోయి రాత్రికి ఇంత అన్నం తిని కునుకు తీదామంటే కుదరదు అక్కడ రాత్రంతా జాగారం ఉండాల్సిందే ఎందుకంటే అక్కడ కరెంట్ ఉండదు. పెబ్బేరు మండలం చెలిమిల్ల పెబ్బేరు మునిసిపాలిటీ లోని ప్రజలు నిత్యం కరెంటు కోతలతో సతమతమవ్వాల్సిందే కొత్త ప్రభుత్వం వచ్చి 7 నెలలు కావలస్తున్న ఒక్కరోజు కూడా కరెంటు సక్రమంగా ఉండదు రాత్రనక పగలనకా నిత్యం కరెంటు కోతలతో ఇబ్బంది గురవుతు న్నారు ప్రజలు పొలం పనులు లేదా ఏదో ఒక పని చేసి ఇంటికి వచ్చి రెస్టు తీసుకుందామంటే అంత ఈజీ కాదు, ఒకసారి కరెంటు ఉంటది. ఒకసారి అసలే ఉండదు, రాత్రి అన్నం తిని పడుకుంటే నిద్ర వస్తుందన్న గ్యారెంటీ ఉండదు దోమల బాధతో ఉక్కపొతాతో ఇబ్బంది పడుతూ జాగారం చేయల్సి వస్తుంది ప్రజలు చిన్నపిల్లలు సన్న పిల్లల తల్లుల పరిస్థితి ఇంకా ఘోరం చిన్నగా వర్షం వచ్చినా గాలి వీచినా వెంటనే కరెంటు కట్ చేస్తారు ఇదేంటని సంబంధిత ఏఈ ని లైన్మెన్ ను అడిగితే పైనుంచి పోయింది మన దగ్గర కాదంటూ దాటా వేస్తారు ప్రజలు ఎన్నోసార్లు కరెంటు ఏఈ ని లైన్మెన్ ను అడిగి అడిగి విసిగిపోయారు వీలైతే వారి ఫోన్ స్విచాఫ్ చేసుకుంటారే తప్ప ప్రజలకు సమాధానం మాత్రం చెప్పరు పరిష్కారం అస్సలు చేయరని ప్రజలు అంటున్నారు అధికారం పక్షం వాళ్లు అడగ లేక ప్రతిపక్షం వాళ్లు ప్రశ్నించలేక ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతుల
# పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** జగిత్యాల నూకపల్లి గ్రామం మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు..గురువారం జగిత్యాల మున్సిపాలిటి పరిధిలో, నూకపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 4,520 గృహములలో మిగిలిపోయిన మౌళిక వసతులైన మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంక్ లు, నీటి వసతి, విద్యుత్ లైన్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 4,520 డబుల్ బెడ్ రూమ్ గృహములలో అలాట్ మరియు మిగిలిపోయిన ఇండ్లను అలాట్ చేయుటకు లబ్దిదారులను ఎంపిక చేయుటకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్,స్థానిక శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, హౌసింగ్,రెవెన్యూ పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టముకు మంజూరు కాబడిన (4520) డబుల్ బెడు రూమ్ ఇండ్లను ఎంపిక చేసి అలాట్ చేసారని,మిగతా బ్యాలెన్స్ గృహాలము ఎంపిక చేయుటకు మీ సేవ ద్వారా అప్లికేషన్లు స్వీకరించుటకు కమిషనర్ మీ సేవ ద్వారా అనుమతి తీసుకోని అప్లికేషన్లు స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను టిఎస్ వెబ్సైట్ ద్వారా మరియు జిల్లా అధికారులచే టీమ్ లు చేసి నిష్పక్షపాతికముగా అర్హులైన లబ్దిదారులను రెండు మాసములలో ఎంపిక చేయవలేనని రెవెన్యూ,హౌసింగ్ అధికారులను ఆదేశించారు. 17 కోట్లతో మంజూరి కాబడిన మురికి కాలువల నిర్మాణము సెప్టిక్ ట్యాంక్ల నిర్మాణము మరియు గృహములకు కరెంట్ పానెల్ బోర్డ్స్ రెండు మాసములలో పూర్తి చేయవలేనని పంచాయత్ రాజ్ అదికారులను ఆదేశించారు. 14 కోట్లతో మంజురి కాబడిన వాటర్ ట్యాంక్ మరియు నీటి పైప్ లైన్లు డబుల్ బెడ్రూము గృహములతో పాటు ఇందిరమ్మ కాలనీ లో పైప్ లైన్లు నెల రోజులలో పూర్తి చేయవలేనని మిషన్ భగీరత అదికారులను ఆదేశించారు.. నూకపల్లి కాలనీ కి వెళ్ళే రహదారి ఆక్రమించుకున్న దానిని క్లియర్ చేయించాలని రెవెన్యూ అదికారులను ఆదేశించారు. కాలనీలలో పేరుకపోయిన ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. జగిత్యాల పట్టణములో నిర్మించిన సమీకృత మార్కెట్ ను ప్రజలకు ఉపయోగములోకి తీసుకరావాలని శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నూకపల్లీ అర్బన్ కాలనిని అమృత్ స్కీమ్ కు టై అప్ చేయగలరని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రెండు నెలలలో లబ్దిదారులకు అందచేయుటకు ప్రయత్నం చేయగలరని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అధికారులకు నిర్దేశించారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు,ఆర్డీవో మధుసూదన్, రహమాన్, శేఖర్ రెడ్డి, సంపత్ రావు,ఈఈ లు జే.రాజేశ్వర్, మిళింద్, జలెందర్, డిప్యూటీ ఈఈ లు, కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ వరందన్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

## అయిల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

**నెల్లూరు** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం పంటపాలెం సమీపంలోని 3ఎఫ్ పామాయిల్ పరిశ్రమలో రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పామాయిల్ ఫ్యాక్టరీలో బాయిలర్లలో నైట్రోజన్ ట్రాన్స్ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. పరిశ్రమ చుట్టూ మంటలు వ్యాపించాయి. పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు కూడా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.పామాయిల్ కర్మాగారం నుంచి ఎగిసి పడుతున్న మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. భారీ ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రమాద వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు.

## పసికందును పారేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా జోష్యలవారికండ్రిగలో దారుణం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. శిశువు కేకలు వినిపించడంతో స్థానికులు గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.మానవత్వం మంట కలిసిపోయింది. అప్పుడే పుట్టిన పసికందును గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పక్కన పడేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా జోష్యలవారికండ్రిగలో ఈ దారుణం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పక్కన టవల్ లో చుట్టి పడేశారు.అ యితే, అటువైపుగా వెళ్తున్న స్థానికుడికి శిశువు కేకలు వినిపించాయి. వెంటనే పసికందును గుర్తించిన స్థానికుడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక అధికారుల ద్వారా శిశువుకు చికిత్స అందించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## స్కూలులో అగ్ని ప్రమాదం: పిల్లలు క్షేమం

**తిరుపతి** తిరుపతిలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో ఉదయం విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. బైరాగిపట్టెడలోని సోక్రటీసు స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. అయితే ఆ సమయంలో పిల్లలు ఎలాంటి గాయాలు అవగా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. స్కూల్ బిల్డింగ్‌లో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. యాజమాన్యం జీ+3 బిల్డింగ్‌లో పాఠశాలను నిర్వహిస్తోంది.ఈ క్రమంలో ఉదయం ఒక్కసారి పాఠశాలల భవనంలో మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో పాఠశాలలో మొత్తం 350 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే పెంట్ హౌస్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నిప్రమాదం సంభవించింది. వేస్టే మెటీరియల్స్‌తో పెంట్ హౌస్‌లో ఉండటంతో మంటల తీవ్రత అధికమైంది. మంటలను గుర్తించిన స్కూల్ యాజమాన్యం వెంటనే తరగతి గదుల్లో నుంచి విద్యార్థులను ఖాళీ చేయించేశారు. దీంతో విద్యార్థులకు తృటిలో ప్రమాదం తప్పినట్లైంది.

# వైద్యం అందక వ్యక్తి మృతి

**సి.బెళగల్** సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో సరైన సమయంలో వైద్యం అందక మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పూలకాల గ్రామానికి చెందిన బండారు దుబ్బన్న కుమారుడు బండారు సులోమాన్ (36) గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గ్యాస్ ట్రబుల్, కడుపుబ్బరం తో బాధపడుతుండగా గ్రామంలో ఉన్న స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. కానీ అక్కడ విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు హాస్పిటల్లో ఎవ్వరు లేరు. ఆ సమయంలో పరిస్థితి విషమించడంతో మృతుడి తల్లిదండ్రులు, బంధువులు అంబులెన్స్ లకు నాలుగైదు సార్లు ఫోన్ చేయగా అక్కడ వస్తున్నాం ఇక్కడ వస్తున్నాం అంటూ చెబుతూనే ఉన్నారు చివరగా పోలకల్ గ్రామం నుండి వేరే వెహికల్లో గూడూరుకు తరలించారు. అక్కడినుండి అంబులెన్స్ లో కర్నూల్ హాస్పిటల్కు తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని బంధువులు, మా అబ్బాయికి సరైన సమయంలో వైద్యం అందించడంలో విఫలమైన పోలకల్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిపై , డ్యూటీ చేయకుండా ఇంటికి వెళ్లిన స్టాఫ్ నర్స్ లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇదే విషయంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శ్రావణి ని విచారించగా, పోలకల్ హాస్పిటల్ లో రెండు సంవత్సరాల నుండి 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. కానీ హాస్పిటల్ పరిసరాల్లో సెక్యూరిటీ లేకపోవడం వల్ల రాత్రిపూట విధులు నిర్వహించడం కష్టమవుతుందని తెలిపారు.

# విజయవాడ లో వైసీపీకి భారీ షాక్

**- తెలుగుదేశంలోకి చేరిన వైసీపీ కి చెందిన ముగ్గురు కార్పొరేటర్ లు**



**విజయవాడ** వైకాపాకు చెందిన ముగ్గురు కార్పొరేటర్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో టీడీపీలో చేరారు. మైలవరపు మాధురి లావణ్య, మైలవరపు రత్నకుమారి, హర్షద్ టీడీపీ లో చేరిన వారిలో వున్నారు.వీరంతా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు.

## జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ
# నాయకుల ధర్నా

**- సొంత పార్టీ ఎమ్మెల్యే కు ఋణ మాఫీ**

**- అసలైన రైతులకు షరత్తుల టోపీ**

**- ఋణ మాఫీ చేస్తామని నమ్మబలికి... రైతుల జీవితాలను బలిచేస్తున్నారు**

**జయశంకర్ భూపాలపల్లి :** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కాంగ్రెస్ రైతు ఋణ మాఫీపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులందరికీ తక్షణమే రూ.2,00,000/- ఋణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఋణ మాఫీ చేయమంటే బ్యాంక్ ఆధార్ లింక్ కాలేదని,ఆధార్,ఫోన్ లింక్ కాలేదని కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ దాటేస్తున్నారు...ఉద్యోగస్తులకు,రేషన్ కార్డు లేనివారికి, ఐటీ కట్టే వారికి రైతు ఋణ మాఫీ లేదని షరతులు వర్తిస్తాయి అంటున్న కాంగ్రెస్ నాయకులు, కానీ వారి ఎంఎల్ఏ, ఎంపీ లకు మాత్రం చాలా పేదవారు అని వాళ్ళకి రూ.2,00,000/- ఋణ మాఫీ చేస్తారు అంట అని పేర్కొంటూ సొంత పార్టీ ఎంఎల్ఏ లకు ఋణ మాఫీ అసలైన రైతులకు షరత్తుల టోపీ అంటూ ఎద్దేవా చేశారు..ఇప్పటి వరకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అరకొర చేస్తూ మేము ఇచ్చిన మాట అమలు చేశామని బీరాలు పలుకుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేయాలని లేదంటే ప్రజల పక్షాన నిలబడి హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. రైతు ఏడ్చిన రాజ్యం... ఎద్దు ఏడ్చిన సేద్యం ... బాగు పడదని హెచ్చరించారు. ఋణ మాఫీ చేస్తామని నమ్మ బలికి రైతుల జీవితాలను బాలిచేస్తున్నారు అని వాపోయారు ఇకనైనా రైతులందరికీ న్యాయం చేస్తూ రూ.2,00,000/- ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు

## బాలికల ఆశ్రమ పాఠశాలను
# తనఖీ చేసిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థి మహంతి స్వస్థ తో లెక్కలు చేపించి గుడ్ బాగా చేశావని అభినందించి భవిష్యత్తు లో ఏం అవుతావని అడుగగా తాను డాక్టర్ కావాలని అనుకుంటున్నానని చెప్పగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు చిననతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ బాగుందని ఇదే స్పూర్తిని కొనసాగించాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ బాలికలకు విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. మొత్తం 381 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకుని మరమ్మత్తులు నిర్వహణకు ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయించి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, అదనపు తరగతి గదులు తదితర. సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. క్రమం తప్పక విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వంటలు ఎలా ఉన్నాయంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వసతిగృహ సందర్శన రిజిస్టర్ లో సంతకం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్ తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## నన్నపనేని నరేందర్‌పై
# ఆగ్రహించిన వాహనాదారులు

**వరంగల్** పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వద్ద కేటీఆర్ పిలుపుమేరకు రైతు రుణమాఫీ పై ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు సహనం కోల్పోయారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ వాహనదారులు అసహనం వ్యక్తం చేసారు. అత్యవసర పనులకు ఆటంకం కలిగేలా ధర్నాలు ఏంటని వాహనదారుల మండిపడ్డారు.

## తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రారంభం

**చెన్నై :** రాజకీయాల్లోకి మరో హీరో ఎంట్రీ ఇచ్చారు. తమిళ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో విజయ్ రాజకీయ పార్టీని ప్రారంభించారు. 'తమిళగ వెట్రి కళగం ' పేరుతో ఈ ఏడాది ఆయన కొత్త పార్టీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పార్టీకి సంబంధించిన జెండాను, పార్టీ అజెండాను ఆవిష్కరించారు.గురువారం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో విజయ్ పార్టీ జెండాను ఎగురవేశారు.

ఎరుపు, పసుపు రంగులతో కూడిన ఈ జెండాలో రెండు ఏనుగులు, మధ్యలో వాగై పుష్పం ఉంది. వాగై అంటే మన దగ్గర రోడ్ల పక్కన నాటే దిరిసెన చెట్టు. తమిళంలో వాగై అంటే విజయానికి చిహ్నంగా భావిస్తారు. పార్వతీ దేవి మహిషాసురడిని సంహరించే ముందు ఈ వాగై చెట్టు కింద శివుడి కోసంతప్పు చేశారని తమిళ పురాణాలు చెప్తాయి. వేదికపై ముందు పార్టీ జెండా విడుదల చేసిన విజయ్, ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 40 అడుగుల స్తంభంపైన పార్టీ జెండా ఎగరవేశారు.అనంతరం విజయ్ పార్టీ గీతాన్ని కూడా విజయ్ చేశారు. పార్టీకి సంబంధించిన ఈ కీలక కార్యక్రమంలో విజయ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. వివేక్ రాసిన ఈ పాటకు సంగీతాన్ని తమన్ అందించారు. ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

జెండా ఆవిష్కరణ అనంతరం విజయ్ పార్టీ కార్యకర్తలతో కలిసి.. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విజయ్.. 'దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షకు మేం తొలగిస్తాం. ప్రజల్లో అవగాహన కల్పించి అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం' అని తన పార్టీ అంజెండాను ప్రకటించారువచ్చే ఏడాది తమిళ నాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలే లక్ష్యంగా విజయ్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయని విజయ్.. తన మద్ధతును ఏ పార్టీకి కూడా అందించలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ఆ సమయంలోనే స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తాజాగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

**కర్నూలు** కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీలో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఓర్వకల్లులో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉంది. ఈ క్రమంలో ఉదయం కొంతమంది కార్మికులు పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగినట్లు సమాచారం.ఫ్యాక్టరీ మొదటి అంతస్తులో వెల్డింగ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కేబుళ్లు దగ్ధం కావడంతో రూ.కోటి వరకు నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు వెల్లడిస్తున్నారు. క్షతగాత్రుల వివరాలను కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది. ఈ విషయంపై స్థానిక ఎస్సై ను వివరాలు కోరితే తమకు సమాచారం లేదని సమాధానం ఇవ్వడంతో ప్రస్తుతం చనిపోయింది ఒకరా ? ఇంకా చాలా మంది ఉన్నారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

## షార్ట్ ఫిల్మ్ పేరుతో వ్యభిచార రాకెట్

**అదిలాబాద్ :** మంచిర్యాల నగరం నడి బొడ్డున గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా హైటెక్ రీతిలో నడుస్తున్న వ్యభిచార రాకెట్ ను మంచిర్యాల పోలీసులు గుట్టురట్టు చేసారు. మంచిర్యాల కేంద్రంలోని ఏసీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు. ఎల్ఐసీ ఆఫీసు సమీపంలో ఇంట్లో గత కొంత కాలంగా అత్యంత గోప్యంగా నడుస్తున్న ఈ వ్యభిచారం గృహంపై మంచిర్యాల సీఐ బన్సీలాల్ తన సిబ్బందితో చాకచక్యంగా దాడి చేసి కొంత మంది విటులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణం చున్నం భట్టి వాడకు చెందిన కరుణాకర్ అనే వ్యక్తి షార్ట్ ఫిల్మ్ పేరుతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అందమైన యువతులను మాయమాటలతో మోసం చేసి వారిని వ్యభిచారంలోకి దింపి వారి జీవితాలను రోడ్డు పాలు చేస్తున్నాడని తెలిపారు. కరుణాకర్ బెల్లంపల్లి కి చెందిన మరో వ్యక్తిని మేనేజర్ గా పెట్టుకొని అతని ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల వారికి వాట్సప్ ద్వారా ఈ అమ్మాయిల ఫోటోలు షేర్ చేస్తూ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంచిర్యాల సీఐ బన్సిలాల్ చాకచక్యంగా దాడి చేసి ఏడుగురు విటులను అరెస్టు చేశారు. వారు నవీన్ బెల్లంపల్లి, దేవ పోషమల్లు, గండి రమేష్ రామకృష్ణ పూర్, కొలిపాక రాజశేఖర్ హామలివాడ, గొల్లపల్లి శేఖర్, నస్పూర్ తో పాటు రూ.12 వేల రూపాయలను, ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## సామూహిక మానభంగం జరగలేదన్న సీబీఐ

**న్యూఢిల్లీ : :** కోల్‌కతా హత్యాచార ఘటనలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు మొదటి నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోస్ట్‌మార్టం రిపోర్ట్ చూశాక ఈ సందేహాలు ఎక్కువయ్యాయి. అయితే...ఆమెపై సామూహిక అత్యాచారం జరగలేదని సీబీఐ విచారణలో తేలింది. ఆగస్టు 13వ తేదీన ఈ కేసుని హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. అప్పటి నుంచి విచారణ కొనసాగుతోంది. సామూహిక అత్యాచారం జరిగిందా అన్న కోణంలో విచారణ జరపగా అదేమీ లేదని తేలింది. సంజయ్ రాయ్ ఒక్కడే హత్యాచారం చేసినట్టు వెల్లడైంది. ఫోరెన్సిక్ రిపోర్ట్‌లోనూ ఇదే తేలింది. సంజయ్ రాయ్ ఆమెపై అత్యాచారం చేసి చంపినట్టు నిర్ధరణ అయింది. ఆటెం రిపోర్ట్ కూడా ఇదే విషయం చెప్పినట్టు సమాచారం. ఆగస్టు 10వ తేదీన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌తో పాటు ఓ బ్లూటూత్ డివైజ్ ఆధారంగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీన ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లో ఈ దారుణం వెలుగు చూసింది. నిందితుడు సంజయ్ రాయ్‌పై గతంలో గృహ హింస కేసులు నమోదయ్యాయి. అతని నాలుగు పెళ్లిళ్లైనట్టు విచారణలో తేలింది. రోజూ తాగొచ్చి భార్యల్ని చిత్రహింసలకు గురి చేసే వాడని స్థానికులు చెబుతున్నారు. నిందితుడి ప్రవర్తన గురించి అత్త కూడా షాకింగ్ నిజాలు వెల్లడించింది. అయితే...అతను ఒక్కడే ఈ పని చేసి ఉండడని, ఇంకెవరి హస్తమో ఉందని ఆమె ఆరోపించారు. కానీ...విచారణలో మాత్రం అందులో నిజం లేదని వెల్లడైంది. ఈ రిపోర్ట్‌ని నిపుణులకు పంపించి తుది అభిప్రాయానికి రావాలని అఃఎ భావిస్తోంది. అయితే...గతంలో ఓ డాక్టర్ ఆమె శరీరంలో 151 గ్రాముల వీర్యాన్ని గుర్తించినట్టు చెప్పారు. సామూహిక అత్యాచారం జరిగి ఉండచ్చని అన్నారు. అప్పటి నుంచే ఈ అనుమానాలు వ్యక్తమయ్యాయి. పోలీసులు దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఇలాంటి వదంతులు నమ్మొద్దని స్పష్టం చేశారు.

## హసీనా పాస్ పోర్టులు రద్దు

**ఢాకా :** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన అన్ని దౌత్య పాస్‌పోర్టులను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నిర్ణయంతో మాజీ ప్రధాని షేక్ హసీనా పాస్‌పోర్ట్ కూడా రద్దయింది. బంగ్లాదేశ్ హోం శాఖ ఈ సమాచారాన్ని వెల్లడించింది. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వ మాజీ ఎంపీల దౌత్య పాస్‌పోర్టలను రద్దు చేసింది. బుధవారం సాయంత్రం నిర్ణయాన్ని ప్రకటించింది హోం మంత్రిత్వ శాఖ. గత ప్రభుత్వ హయాంలో ఎంపీలకు జారీ చేసిన అన్ని దౌత్య పాస్‌పోర్టలను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. సంప్రదింపుల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోం మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది.పాస్‌పోర్ట్‌ను రద్దు చేయడానికి తాత్కాలిక ప్రభుత్వం కొన్ని కారణాలను అందించింది. దీనికి ప్రధాన కారణం షేక్ హసీనాపై ఇప్పటివరకు 44 కి పైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇంకా కొన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితిలో, దౌత్య పాస్‌పోర్టలను రద్దు చేయడం అవసరం. అంతేకాకుండా ఆమె హయాంలో జారీ చేసిన ఇతర ఎంపీల పాస్‌పోర్టులను కూడా రద్దు చేస్తున్నట్లు హోం మంత్రిత్వ శాఖ పేర్కొందిబంగ్లాదేశ్‌లో హింసాత్మక రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తరువాత, షేక్ హసీనా ఢాకా నుండి పారిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆందోళనకారులు ప్రధాని నివాసాన్ని ముట్టడించి, ధ్వంసం చేశారు. కొన్ని వస్తువులను దోచుకున్నట్లు వార్తలు కూడా వెలువడ్డాయి. ఆ తర్వాత మారిన పరిణామాలతో ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయంలో దిగడం ద్వారా షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందారు. ఆమె ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఉంటున్నారు. ఇక దౌత్య పాస్‌పోర్ట్‌ను రద్దు చేసిన తర్వాత షేక్ హసీనా నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు.

# నవోదయకు దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



**సిద్దిపేట** వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశముకొరకు ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఒక ప్రకటనలో కోరారు. నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం 5 వ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, అభ్యర్థి ఫోటో మరియు అభ్యర్థి సంతకంను ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది. దరఖాస్తు చేసుకోవడానికి 2024 సెప్టెంబర్ నెల 16వ తేదీ చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రవేశ పరీక్ష 18జనవరి ,2025 శనివారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాల లో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు లిలిలి.ఔజీలనీటజీఎజీ.ఐనీల.తిని చూడాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రేవంత్ రెడ్డి మీకు రైతుల

# ఆందోళనలు కనపడతలేవా.?

- కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు కళ్ళకు గంతలు కట్టుకున్నారా
- ఇదేనా రుణమాఫీ మీద మీ చిత్తశుద్ధి..
- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్** ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా రైతులకు ఏం సమాధానం చెప్తారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర ప్రగల్భాలు మానుకోవాలి, హుస్నాబాద్ ప్రాంత రైతుల కోసం గౌరవిల్లి రిజర్వాయర్లో నీళ్లు నింపాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. హుస్నాబాద్ రైతుల తో కలిసి ఆందోళన, రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. హుస్నాబాద్ అంబేత్కర్ కూడలి వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని వొడితల సతీష్ కుమార్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని సతీష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. మంత్రులు ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా అంటూ ఆరోపించారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను విస్మరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం ఉత్తర ప్రగల్భాలు పలుకుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పొన్నం ప్రభాకర్ రైతులపై చిత్తశుద్ధి ఉంటే కరువుతో అల్లాడుతున్న రైతులను పంట పొలాలను రక్షించేందుకు వెంటనే గౌరవెల్లి రిజర్వాయర్లో నీళ్లు నింపాలని డిమాండ్ చేశారు మార్నింగ్ వాకులు చేస్తూ నేను ఇది చేస్తా అది చేస్తా అని చెప్పడం తప్ప మంత్రి ఇప్పటివరకు చేసిందేమీ లేదని ఆరోపించారు ఇప్పటివరకు సిద్ధంగా ఉన్న భవనాలను కూడా ప్రారంభించలేని మంత్రి భవిష్యత్తులో ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని అన్నారు.

## మన ఊరు, మన స్కూలుస్ఫూర్తితో తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధి..

- ఎమ్మెల్యే బొలిశెట్టి. శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో సుమారు పది లక్షలతో తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ను వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయనున్నట్లు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆరు లక్షల ప్రభుత్వం నిధులతోనూ, మరో నాలుగు లక్షల దాతల సహకారంతో గ్రౌండ్ అభివృద్ధి పనులను చేయనున్నట్లు తెలిపారు. తాను ఇదే స్కూల్లో విద్యను అభ్యసించానని లక్షల మంది విద్యార్థులు ఇదే స్కూల్లో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. తన వంతుగా 50వేల విరాళాన్ని ప్రకటించారు. మన ఊరు మన స్కూలు పేరుతో దాతలు ముందుకు వచ్చి ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# స్థానిక సత్రాలవారితో సమావేశం

**శ్రీశైలం** క్షేత్రంలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చేపట్టవలసిన తగు ముందు జాగ్రత్తల గురించి బుధవారం రోజు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు స్థానిక సత్రాలవారితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు స్థానిక సత్రాల నిర్వాహకులు, సత్రాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, రెవెన్యూ విభాగం అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్రతిసత్రంలో కూడా ఎలక్ట్రిక్ వైరింగ్ సరిగ్గా ఉండే విధంగా అన్ని సత్రాల వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సత్రంలోని ప్రతి గది, వంటశాల, భోజనశాల, కామన్ హాలు మొదలైన చోట్ల ఎలక్ట్రిక్ వైరింగ్ ను క్షుణ్ణంగా తనిఖీచేయాలన్నారు. దీనివలన విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. అన్ని సత్రాలవారికి కూడా శుచిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ముఖ్యంగా వంటగది, భోజనశాలలు శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అదేవిధంగా తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సత్రాలవారు డ్రైనేజి లోకి వ్యర్థాలు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి వ్యవస్థలో వ్యర్థాలు చేరుకోవడం వల్ల మురుగునీటి వ్యవస్థలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

అదేవిధంగా వర్షం కురిసినప్పుడు సత్ర ప్రాంగణాలలో వర్షపు నీరు నిల్వఉండకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మొత్తం మీద వర్షాల వల్ల ఇబ్బంది తలెత్తకుండా ఉండే విధంగా చేపట్టవలసిన చర్యల, ముందు జాగ్రత్తల గురించి ఆయా సత్రాల నిర్వాహకులు వారి సిబ్బందికి తగు అవగాహన కల్పించాలన్నారు.

## పరగడుపున నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీరు తాగితే ఆరోగ్యానికి మంచిది



ప్రతిరోజు ఉదయం పరగడుపున నానబెట్టిన కొత్తిమీర విత్తనాల (ధనియాలు) నీరు తాగితే ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర విత్తనాల నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు.. రక్తంలోని చక్కెర స్థాయిని, అలాగే శరీర బరువును తగ్గించడంలో సహాయపడుతాయి. ముఖ్యంగా కిడ్నీల సామర్థ్యాన్ని పెంచి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** జిల్లాలో నమోదు అవుతున్నా కేసులలో అధికారులు పకడ్బదీగా పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడే విధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. గురువారం రోజున జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టు లలో నిందుతులకు శిక్షలు విధముగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు. నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారి కీలక పాత్ర అని జిల్లాలో గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోలని తద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ సులబతరం అవుతుందన్నారు. నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణ కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండ ఫ్లెక్సీస్ ఏర్పటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పండగలు, వివిధ జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీ.జే ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా డీ.జే ఉపయోగించినట్లు అయితే కేసులు నమోదు చేసి డీ.జే లు సీజ్ చేయాలని ఆదేశించారు. వివిధ కారణాలతో రోడ్ల మీదకు వచ్చి రాస్తా రొక, దార్నా ల పేరుతో ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, గుడుంబా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ లపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై, నిబంధనలకు విరుద్ధంగా సైరైన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం

- ఉపాధి కార్యాలయం ముందు మొక్కలు నాటిన ఎంపీడీవో, ఏపీఓ
- మండల వ్యాప్తంగా కార్యక్రమంలో పాల్గొన్న టి.ఏ లు, ఎఫ్.ఏ లు, గ్రామ నాయకులు



**తుగ్గలి** దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు మండల వ్యాప్తంగా అధికారులు ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు. జిల్లా పిడి అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో 4000 మొక్కలను నాటాలని ఆదేశాలు జారీ చేయగా, మండల వ్యాప్తంగా అధికారులు, నాయకులు సమన్వయంగా కలిసి కార్యాలయాల ముందు మొక్కలను నాటారు. మండల కేంద్రమైన తుగ్గలి నందు ఎంపీడీవో సావిత్రి, ఏపీఓ రామకృష్ణ, ఈసి ప్రదీప్, మండల టెక్నికల్ అసిస్టెంట్ లు రామాంజనేయులు, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు కలిసి ఉపాధి కార్యాలయం ముందు మొక్కలను నాటారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యందు గల ప్రభుత్వ కార్యాలయాల ముందు ఉపాధి సిబ్బంది, గ్రామ నాయకులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ మొక్కలను నాటడం వలన సరైన సమయాలలో వర్షాలు కురుస్తాయని, అదేవిధంగా పర్యావరణ కాలుష్యం కూడా నియంత్రణలో ఉంటుందని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధి ఇబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మ వద్దు

- జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట** ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. అజ్ఞాత వ్యక్తులు ఎవరైన పాత మొబైల్స్ లేదా పాడైన మొబైల్స్ కొంటాం అంటూ మీ దగ్గరికి వస్తె అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేశారు. సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు అని తెలియచేసారు. ఇటువంటి సైబర్ కేటుగాళ్ల ముఠాల వల్ల అమాయక ప్రజలు తమ కష్టార్జితం ద్వారా సంపాదించిన డబ్బును కోల్పోతున్నారని కావున ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని సైబర్ నేరాలకు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జొన్నగిరి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ నాగరాజు

**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం నందు గల బాలుర వసతి గృహాన్ని తుగ్గలి తహసిల్దార్ నాగరాజు గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు హాస్టల్ వార్డెన్ రమేష్ ద్వారా బాలుర వసతి గృహానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తహసిల్దారు విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం మరియు ఇతర వసతులను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హాస్టల్ నందు నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ పరిశీలించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని గురువులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్వో కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుకున్న రుణమాఫీ రగడ

- ఆందోళనకు సిద్ధమైన రైతులు - ఉమ్మడి రెడ్డి సంఘం ప్రకటన..



**మేడిపల్లి :** ఎరువులు విత్తనాలు, పురుగు మందులు ఇలా నకిలీలతో అనేక సందర్భాల్లో మోసపోయే రైతులు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకంలో పేర్లు లేకపోవడంతో మరోసారి మోసపోయామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..రెండు లక్షల వరకు పంట రుణాలను అందరికీ ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు దఫాలుగా మాఫీ ప్రకటనతో. మొదటి విడత రుణమాఫీ జూలై 18న, రెండో విడత జూలై 30న, మూడో విడత ఆగస్టు 15న తో రుణమాఫీ అవుతుందని ఆనందం వ్యక్తం చేసిన రైతుల్లో. అనేకమంది రైతుల పేర్లు గల్లంతు కావడంతో ఆందోళన నెలకొంది.. దీంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది..మొదటి జాబితాలో మాఫీ కాని వారికి రెండో విడతలో అవుతుందని, రెండో విడతలో కూడా తమ పేర్లు కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసే రైతుల సంఖ్య ఎక్కువయింది. దీంతో మూడో విడత వరకు ఓపిక పట్టాలని సూచించడంతో రైతులందరూ ఇప్పటివరకు ఎదురు చూశారు. మొదటి రెండు విడతల్లో రుణమాఫీ జరగలేదని స్పష్టంగా రైతులకు తెలిసినా మిన్న కుండిపోయారు. రేపో మాపో మాఫీ అవుతుందన్న ఆలోచించి ఓపిక పట్టిన రైతన్నకు మూడో విడతలోనూ తమ పేర్లు లేకపోవడంతో గ్రామాల్లో రైతుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గురువారం రోజున మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో రైతులు సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పునరాలోచించుకొని రుణమాఫీలో పేర్లు రానీ రైతులందరి జాబితా ప్రకటించి బేషరతుగా రుణమాఫీ చేయాలని..లేదంటే ఈనెల 29న ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజారెడ్డి, కోశాధికారి కాలగిరి రాజేందర్ రెడ్డి, సభ్యులు సురకంటీ రవీందర్ రెడ్డి, సల్ల మల్లారెడ్డి, దొంగ రవీందర్, బద్దం రాజారాం, సురకంటి గంగారెడ్డి, సురకంటి అంజిరెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి, కొంగరి వినోద్ రెడ్డి, ఆవ్రెడ్డి తిరుపతిరెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, మిట్టపల్లి లక్పతి రెడ్డి, గడ్డం లింగారెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

## చిరు వ్యాపార బాధితులను పరామర్శించిన కొండా మురళి

**వరంగల్ జిల్లా** పోచమ్ మైదాన్ లో ఇటీవల తొలగించిన డబ్బాల బాధితులను కొండా మురళి పరామర్శించారు. అయన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పై కౌంటర్ వేసారు. బీసీ నాయకుడివి అయి.. పేద బీసీ ప్రజలకు అన్యాయం చేస్తావా. నేను యునానిమస్ గా గెలిచి, పార్టీ మారడంతో రాజీనామా చేసినా. నువ్వు పార్టీ పరంగా గెలిచి పార్టీ మారావు.. దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువని అన్నారు. ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తారని అన్నారు. ఇక్కడ కొండ మురళి హవ నడుస్తుంది. మీరు ఇక్కడే ఉండండి.. ఎవరు అడ్డు వచ్చినా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తొలగించింది మా ప్రభుత్వం అయినా.. తమకు ప్రజలే ముఖ్యమనీ అన్నారు. కొండా దంపతులు ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వమని అన్నారు. ప్రభుత్వం చేసిన నష్టానికి 11మంది బాధితులకు అండగా మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు కొండమురళి.

## కోవర్టులపై మావోయిస్టుల డేగ కన్ను

- మేడ్చల్ జిల్లా వాసి రాధ హత్య



**మేడ్చల్** నర్సింగ్ విద్యార్థిని పల్లెపాటి రాధను మావోయిస్టులు హతమార్చారు. రాధ అలియాస్ నీల్సో ఆరేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరింది. పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచారంతో మావోయిస్టులు హతమార్చారు. ఈ మేరకు ఒక .లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది. మూడు నెలల క్రితమే రాధ పై అనుమానం తో కమాండర్ బాధ్యతల నుంచి తొలగించారు. రాధ పార్టీ కీలక సమాచారాన్ని ఇంటెలిజెన్స్ పోలీసులకు వెల్లడించిందంటూ మావోయిస్టు పార్టీ పేర్కొంది

# పార్వతీపురంలో భారీ వర్షం



**పార్వతీపురం మన్యం** పార్వతీపురంలో బుధవారం రాత్రి కురిసిన భారీవర్షానికి పార్వతీపురం నలుమూలలు జలమయం అయ్యాయి. గణేష్ నగర్, శివారు కాలనీ లు, లోతట్టు ప్రాంతాల ల్లో వరద నీరుచేరింది. దాంతో స్థానికులు ఎదుర్కుంటున్నారు. పలు ప్రైవేటు పాఠశాల కు వెళ్లే మార్గంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులకు అవస్థలు తప్పలేదు. పార్వతీపురం మండలం సాకి గెడ్డ వంతెన పై నుంచి ప్రమాదకరం గా వరద నీరు పారుతోంది.

# నామినేటెడ్ పదవులకు మళ్లీ బ్రేక్..

**విజయవాడ :** ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ మరోసారి వాయిదా పడింది. పదవుల భర్తీ కోసం ఆశగా ఎదురు చూస్తున్న కూటమి నేతలకు తాజా పరిణామాలు మింగుడు పడటం లేదు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నామినేటెడ్ పదవుల కోసం నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మొదలుకుని నియోజక వర్గ స్థాయి నేతలు మండల స్థాయి నేతలు కూడా ఉన్నారు. నామినేటెడ్ పదవుల కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో వాటిని వడపోసి ఎంపిక చేసే ప్రక్రియ ఇప్పటికి కొలిక్కి రాలేదు.నామినేటెడ్ పదవుల భర్తీని మొదట అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్ 15లోగా పూర్తిగా చేయాలని భావించారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల తర్వాత జులైలోనే ముఖ్యమైన పదవుల్ని భర్తీ చేస్తారని భావించినా అందులో జాప్యం జరుగుతూ వచ్చింది. మరోవైపు టీడీపీ-జనసేన-బీజేపీల మధ్య పదవులు పంపకంపై ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీకి మొదటి ప్రాధాన్యం, జనసేన, బీజేపీలకు తర్వాత ప్రాధాన్యత ఇవ్వాలని టీడీపీ పెద్దలు భావించారు. కూటమి ఏర్పాటుతో పలువురు టీడీపీ సీనియర్లు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోయారు. జనసేన 21 స్థానాల్లో పోటీ చేసి గెలిచింది. బీజేపీకి కేటాయించిన సీట్లలో కూడా మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. ఎన్నికల్లో ఫలితాలు రికార్డు స్థాయిలో రావడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణం అయ్యింది. మూడు పార్టీలకు పోటీ చేసిన వాటిలో మెజార్టీ స్థానాల్లో గెలుపొందడంతో నామినేటెడ్ పదవులపై అంచనాలు కూడా పెరిగాయి.మరోవైపు నామినేటెడ్ పదవుల పంపకం నేడో రేపో జరుగుతుందని పుకార్లు షికార్లు చేస్తున్నా ఆ దిశగా ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో టీడీపీ-జనసేనలు సానుకూలంగానే ఉన్నా బీజేపీ మాత్రం తమకు ఎక్కువ ప్రాధాన్యత కావాలని పట్టుబడుతోంది. సీట్ల సర్దుబాటు సమయంలో ఇచ్చిన వాటితో సరిపెట్టుకున్నా నామినేటెడ్ పదవుల విషయంలో మాత్రం వెనక్కి తగ్గకూడదని ఆ పార్టీ యోచిస్తోంది. క్షేత్ర స్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేయడానికి పార్టీ నేతలకు పదవులు కీలకమని ఆ పార్టీ యోచిస్తోంది.మొత్తం అందుబాటులో ఉన్న పదవుల్లో తొలుత 30 నుంచి 50శాతం పదవుల్ని భర్తీ చేయాలని ఆ తర్వాత మిగిలిన భర్తీ చేయాలని భావించారు. మొదట భర్తీ చేసే వాటిలో 50శాతం పదవుల్ని టీడీపీకి 30శాతం జనసేనకు మిగిలినవి బీజేపీకి ఇవ్వాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనకు బీజేపీ సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. మరిన్ని పదవుల కోసం ఆ పార్టీ పట్టుబట్టడంతోనే నామినేటెడ్ పదవుల భర్తీ వాయిదా పడినట్టు తెలుస్తోంది.మరోవైపు నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ కార్యాలయానికి భారీగా దరఖాస్తులు చేరుకున్నాయి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవుల కోసం నేతలు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఐదేళ్లు పార్టీలో తాము చాలా కష్టపడ్డామని.. ఆర్ధికంగా నష్టపోయామని, తమపై కేసులు కూడా ఉన్నాయని దరఖాస్తుల్లో చెబుతున్నారు.తమ వివరాలతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల సిఫార్సుల లేఖలను కూడా వీటికి జత చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేటాయించాలని ఇప్పటి వరకు సుమారు 23 వేల దరఖాస్తులు పార్టీ కార్యాలయానికి వచ్చాయి. భారీగా దరఖాస్తులు రావడంతో వీటిని వడపోసే కార్యక్రమాన్ని పార్టీ చేపట్టింది. అందరికీ ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేస్తోంది.రాష్ట్ర స్థాయిలో సుమారు 103 కార్పొరేషన్లు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో ఛైర్మన్‌తోపాటు 11 మందికి డైరెక్టర్లుగా నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. తద్వారా 1,130 మంది వరకు నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇవి కాకుండా మరో 300 పదవులు ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలు, మండల స్థాయిలో మార్కెట్ యార్డు కమిటీ పదవులు కూడా ఉన్నాయి. మొత్తం సుమారు 2,500 మందికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు.తాజాగా మూడు పార్టీల మధ్య పదవుల పంపకంపై ఏకాభిప్రాయం రాకపోవడంతో నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారికి ఉస్సురుమంటున్నారు.

# చంద్రగిరిలో పెండింగ్ పనులకు టీటీడీ నిధులు

**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అతి పెద్ద నియోజకవర్గం చంద్రగిరి. ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత గ్రామం ఉంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను ఆసక్తిగా చూసేలా చేసింది ఈ నియోజకవర్గం. అలాంటి నియోజకవర్గంలో రహదారులకు, వంతెనలకు మోక్షం కలిగింది. 2021లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీగా వర్షాలు పడ్డాయి. వర్షాల కారణంగా స్వర్ణముఖినది ఉగ్రరూపం దాల్చి పంటలు, ఇళ్లు, రోడ్లు, రహదారుల, వంతెనలు పూర్తిగా ధ్వంసం చేసింది. నాటి వైసీపీ ప్రభుత్వం వాటి నిర్మాణానికి తాత్కాలిక మరమ్మతులు చేసిందే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదు. దీంతో గత మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రహదారులు, వంతెనలపై ప్రజలు అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో 10 సంవత్సరాల కాలం మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేగా పని చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు ఎంపీపీ, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరిపాలన సాగించారు. వారి పరిపాలన కాలంలోనే రహదారుల, వంతెనలు, చెరువులు దెబ్బతిన్నాయి. రాయల చెరువుకు గండి పడితే సుమారు 50 గ్రామాలకు వరద ముప్పు ఏర్పడింది. గండి పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసేవరకు అక్కడే బస చేశారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఆ పనులుతప్ప నియోజకవర్గంలో ఎలాంటి మరమ్మతులు చేయలేదు. నియోజకవర్గంలో పాడైన రోడ్లు, వంతెనల కోసం రూ.100 కోట్లు మంజూరైందన్నారు. దానిని అమలు చేసే లోపు ఎన్నికల కోడ్ వచ్చిందని తెలిపారు. టెండర్ల స్థాయిలోనే ఆ పనులు నిలిచిపోయాయని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం రాకతో ఇప్పుడు ఆ నిధులు ఏమయ్యాయో తెలియదంటున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారి ఎమ్మెల్యే హోదాలో అసెంబ్లీకి హాజరైన నాని ముఖ్యమంత్రికి నియోజకవర్గంలోని రహదారుల మరమ్మత్తులు, వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. దానిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అయితే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.100 కోట్లు ఏమయ్యాయి అనేది మాత్రం చెప్పడం లేదు. చంద్రగిరి నియోజకవర్గంలో వర్షాల కారణంగా చాలా వరకు వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా చిగురువాడ, తనపల్లి, తిరుచానూరు ఇలా స్వర్ణముఖి నది ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో తీవ్రంగా నష్టం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఇచ్చిన వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీకి లేఖ రాశారు. చంద్రగిరి నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు నిర్మాణానికి టీటీడీ నిధులు విడుదల చేయాలనేది ఆ లేఖలోని సారాంశం. తిరుమలకు వచ్చే యాత్రికులు తిరిగే తిరుపతి లాంటి ప్రాంతాలో పారిశుధ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు టీటీడీ నుంచి కొంత నిధులు ఇవ్వాలని తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ వినతి మేరకు టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీనిపై కొందరు, కొన్ని పార్టీలు మినహా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ నిర్ణయాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెనక్కి తీసుకున్నారు. అయితే అప్పుడు టీటీడీ నిధులు తిరుపతికి వద్దని పోరాటాలు చేసిన కూటమి నాయకులు నేడు చంద్రగిరిలో రహదారులు, వంతెనల నిర్మాణానికి టీటీడీ నిధులు ఎలా మంజూరు చేస్తారని వైసీపీ ప్రశ్నిస్తోంది. దానిని ఎలా సమర్థిస్తారాని నిలదీస్తున్నారు.

# అక్టోబరు 15న సిరిమానుఉత్సవం

**విజయనగరం :** ఉత్తరాంధ్ర పెద్ద పండుగగా చెప్పుకునే విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను పండుగకు ముహూర్తం ఖరారు చేశారు ఆలయ అర్చకులు. పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరంటే ఉత్తరాంధ్రవాసులకు ఒక సంబరం. జీవితంలో ఒక్కసారయినా ఆ జాతరను చూసి తరించాలని అందరూ పరితపిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న పైడితల్లి అమ్మవారి జాతర కోసం ఇప్పటికే అధికారులు పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా జరిపే ఈ పండుగకు విజయనగరంతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, తెలంగాణ, ఒడిస్సా, ఛత్తీస్?ఘడ్ రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. నలభై రోజుల పాటు సాగే ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుందిపైడితల్లి పండగ వచ్చిందంటే అందరూ ఆనందోత్సవాల్లో మునిగిపోతారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న అమ్మవారి పండగకు ముహూర్తం ఖరారు చేశారు అధికారులు. సెప్టెంబర్ 20 భాద్రపద బహుళ తదియ రోజున మండల దీక్షతో ప్రారంభమవనున్న ఈ పండుగ అదే రోజు ఉదయం 11 గంటలకు అమ్మవారికి పండుగ రాట వేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు.

అక్టోబర్ 14 న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరుగనుండగా, ప్రధాన ఘట్టమైన సిరిమాను ఉత్సవం అక్టోబర్ 15న జరగనుంది. అక్టోబర్ 22వ తేదీ మంగళవారం పెద్దచెరువులో అమ్మవారి తెప్పోత్సవం, 27 సాయంత్రం కలశ జ్యోతుల ఊరేగింపు జరుపుతారు. అక్టోబర్ 29న మంగళవారం చదురుగుడి వద్ద ఉయ్యాల కంబాల మహోత్సవం, 30న బుధవారం వనం గుడి ఆవరణలో చండీహోమం, పూర్ణాహుతి, దీక్షా విరమణ ఉదయం ఎనిమిది గంటల నుండి సాగుతాయి.సిరిమానోత్సవంలో భాగంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు అధికారులు. ఈ పండుగలో ప్రధాన ఘట్టమైన అమ్మవారి సిరిమానును ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు ఎనిమిదవ సారి సిరిమానును అధిరోహించి భక్తులకు అమ్మవారి ప్రతిరూపంగా దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారి సిరిమాను జాతర ఆలయ సంస్కృతి, సంప్రదాయాలతో సాగనుంది. గజపతిరాజుల ఆడపడుచు అయిన పైడితల్లి అమ్మవారి పండుగకు గజపతిరాజుల వారసులు, ఆలయ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు పర్యవేక్షణలో సాగనుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు పండుగకు కావలసిన అన్నిరకాల ఏర్పాట్లు కోసం ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని బ్రాండ్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి చంద్రబాబు వచ్చినా మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లలో మాత్రం మార్పు రాలేదు. బాబు వస్తే అన్ని మారిపోతాయి. నాణ్యమైన మద్యం అందుబాటులోకి వస్తుంది, ధరలు దిగొస్తాయని ఆశించిన మద్యం ప్రియులకు భంగపాటు తప్పలేదు. ప్రభుత్వాలు మారి మూడు నెలలు గడుస్తున్నా టీడీపీ మిత్ర పక్షాలు విమర్శలు గుప్పించిన జే బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్నారు.మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లను రోజువారీ అమ్మకాల ప్రాతిపదికన ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ డిస్టిలరీల నుంచి కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వం మారిన తర్వాత కూడా పాత బ్రాండ్లనే విక్రయించడంలో మతలబు ఏమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. మరోవైపు ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి అచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.మద్యం కొనుగోళ్లు, అమ్మకాలలో వినియోగదారుడికి, తయారీదారులకు మధ్య ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉన్నపుడు ఇంకా నాసిరకం మద్యం, ఊరు పేరు లేని బ్రాండ్లనే మూడ్నెల్లుగా ఎందుకు విక్రయిస్తున్నారనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ధరలను తగ్గించే అంశం కొత్త మద్యం పాలసీలో తీసుకోవాల్సి ఉన్నా, బ్రాండ్ల లభ్యత అంశం మాత్రం బేవరేజీస్ కార్పొరేషన్ చేతుల్లోనే ఉంటుంది. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన బ్రాండ్లను నిర్ణయించే బేవరేజీస్ కార్పొరేషన్ కొన్ని బ్రాండ్లనే ఇప్పటికీ అందుబాటులో ఉంచుతోంది. ఎన్నికలకు ముందు వరకు ఏ బ్రాండ్లనైతే జే బ్రాండ్లుగా తిట్టిపోశారో అవే బ్రాండ్లను ఇప్పటికీ విక్రయిస్తున్నారు. ఇదంతా కొందరి కనుసన్నల్లో వ్యూహాత్మకంగా జరుగుతోందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది. మద్యం పాలసీలో ప్రైవేట్ మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించింది. ఇది కొంత మేరకు సత్ఫలితాలను ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోయినా ఫర్లేదు మద్యం అమ్మకాలు ప్రైవేట్‌కు ఇచ్చేయాలని ఎన్డీఏ కూటమి భావిస్తోంది.ఇందులో భాగంగానే పాత బ్రాండ్లనే ఇంకా దుకాణాల్లో విక్రయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. మద్యం విక్రయాల్లో వేల కోట్ల రుపాయల లాభాలు కళ్ల ముందుకు కనిపిస్తుండటంతో వాటిని దక్కించుకునేందుకు రాజకీయ పలుకుబడి ఉన్న లిక్కర్ సిండికేట్లు పావులు కదుపుతున్నాయి.ప్రైవేట్ మద్యం దుకాణాలను అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే ప్రమాదం ఉంది. అయితే ప్రభుత్వ పెద్దల నిర్ణయానికి ఎదురు చెప్పే సాహసం ఐఏఎస్ అధికారులు చేయకపోవచ్చు. ప్రైవేట్ దుకాణాలను అనుమతిస్తే డిస్టిలరీ నుంచి నేరుగా దుకాణాలకు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కూడా సరఫరా చేసే ప్రమాదం ఉంటుంది.బేవరేజీస్ కార్పొరేషన్ నుంచి సరఫరా చేసే మద్యం స్థానంలో నేరుగా డిస్టిలరీ నుంచి కొనుగోలు చేసే మద్యాన్ని విక్రయించి లిక్కర్ సిండికేట్లు లాభ పడిన ఉదంతాలు గతంలో కొకొల్లలుగా ఉన్నాయి. ఇక మద్యం దుకాణాలను నేరుగా డిస్టిలరీలే దక్కించుకునే అవకాశం కూడా ఉంటుంది. బినామీ పేర్లతో మద్యం వ్యాపారంలోకి నేరుగా డిస్టిలరీలు ప్రవేశించడం ద్వారా లాభాలను దక్కించుకోడానికి ప్రయత్నిస్తారనే అనుమానాలు ఉన్నాయి. ప్రైవేట్‌కు మద్యం వ్యాపారాన్ని అప్పగించడం ఎంత మేరకు ప్రభుత్వానికి లాభమనే ఆలోచన లేకుండా ఎక్సైజ్ మంత్రి నుంచి అధికారుల వరకు ప్రైవేట్ రాగం ఆలపించడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది.2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి.ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదు.మద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దల్ని ఒప్పించడంలో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.


## ప్రభుత్వాలు మారినా మారని బ్రాండ్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి చంద్రబాబు వచ్చినా మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లలో మాత్రం మార్పు రాలేదు. బాబు వస్తే అన్ని మారిపోతాయి. నాణ్యమైన మద్యం అందుబాటులోకి వస్తుంది, ధరలు దిగొస్తాయని ఆశించిన మద్యం ప్రియులకు భంగపాటు తప్పలేదు. ప్రభుత్వాలు మారి మూడు నెలలు గడుస్తున్నా టీడీపీ మిత్ర పక్షాలు విమర్శలు గుప్పించిన జే బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్నారు.మద్యం దుకాణాల్లో విక్రయించే బ్రాండ్లను రోజువారీ అమ్మకాల ప్రాతిపదికన ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ డిస్టిలరీల నుంచి కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వం మారిన తర్వాత కూడా పాత బ్రాండ్లనే విక్రయించడంలో మతలబు ఏమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. మరోవైపు ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి అచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.మద్యం కొనుగోళ్లు, అమ్మకాలలో వినియోగదారుడికి, తయారీదారులకు మధ్య ప్రభుత్వమే మధ్యవర్తిగా ఉన్నపుడు ఇంకా నాసిరకం మద్యం, ఊరు పేరు లేని బ్రాండ్లనే మూడ్నెల్లుగా ఎందుకు విక్రయిస్తున్నారనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ధరలను తగ్గించే అంశం కొత్త మద్యం పాలసీలో తీసుకోవాల్సి ఉన్నా, బ్రాండ్ల లభ్యత అంశం మాత్రం బేవరేజీస్ కార్పొరేషన్ చేతుల్లోనే ఉంటుంది. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన బ్రాండ్లను నిర్ణయించే బేవరేజీస్ కార్పొరేషన్ కొన్ని బ్రాండ్లనే ఇప్పటికీ అందుబాటులో ఉంచుతోంది. ఎన్నికలకు ముందు వరకు ఏ బ్రాండ్లనైతే జే బ్రాండ్లుగా తిట్టిపోశారో అవే బ్రాండ్లను ఇప్పటికీ విక్రయిస్తున్నారు. ఇదంతా కొందరి కనుసన్నల్లో వ్యూహాత్మకంగా జరుగుతోందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది. మద్యం పాలసీలో ప్రైవేట్ మద్యం దుకాణాలను ప్రారంభించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించింది. ఇది కొంత మేరకు సత్ఫలితాలను ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోయినా ఫర్లేదు మద్యం అమ్మకాలు ప్రైవేట్‌కు ఇచ్చేయాలని ఎన్డీఏ కూటమి భావిస్తోంది.ఇందులో భాగంగానే పాత బ్రాండ్లనే ఇంకా దుకాణాల్లో విక్రయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. మద్యం విక్రయాల్లో వేల కోట్ల రుపాయల లాభాలు కళ్ల ముందుకు కనిపిస్తుండటంతో వాటిని దక్కించుకునేందుకు రాజకీయ పలుకుబడి ఉన్న లిక్కర్ సిండికేట్లు పావులు కదుపుతున్నాయి.ప్రైవేట్ మద్యం దుకాణాలను అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే ప్రమాదం ఉంది. అయితే ప్రభుత్వ పెద్దల నిర్ణయానికి ఎదురు చెప్పే సాహసం ఐఏఎస్ అధికారులు చేయకపోవచ్చు. ప్రైవేట్ దుకాణాలను అనుమతిస్తే డిస్టిలరీ నుంచి నేరుగా దుకాణాలకు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కూడా సరఫరా చేసే ప్రమాదం ఉంటుంది.బేవరేజీస్ కార్పొరేషన్ నుంచి సరఫరా చేసే మద్యం స్థానంలో నేరుగా డిస్టిలరీ నుంచి కొనుగోలు చేసే మద్యాన్ని విక్రయించి లిక్కర్ సిండికేట్లు లాభ పడిన ఉదంతాలు గతంలో కొకొల్లలుగా ఉన్నాయి.

ఇక మద్యం దుకాణాలను నేరుగా డిస్టిలరీలే దక్కించుకునే అవకాశం కూడా ఉంటుంది. బినామీ పేర్లతో మద్యం వ్యాపారంలోకి నేరుగా డిస్టిలరీలు ప్రవేశించడం ద్వారా లాభాలను దక్కించుకోడానికి ప్రయత్నిస్తారనే అనుమానాలు ఉన్నాయి. ప్రైవేట్‌కు మద్యం వ్యాపారాన్ని అప్పగించడం ఎంత మేరకు ప్రభుత్వానికి లాభమనే ఆలోచన లేకుండా ఎక్సైజ్ మంత్రి నుంచి అధికారుల వరకు ప్రైవేట్ రాగం ఆలపించడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందనే అనుమానాలు ఉన్నాయి.ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది.2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి.ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదు.మద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దల్ని ఒప్పించడంలో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.


# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, ప్రముఖ సినీ నటి ధివిలు శ్రీవారి సుప్రభాత సేవలో వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# సజ్జల షిఫ్ట్...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంతా తానే అయి వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పుడు బెజవాడను వదిలి హైదరాబాద్ కు చేరుకున్నారట. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ప్రభుత్వ సలహాదారుగా ఆయన వ్యవహరిస్తూ జగన్ తర్వాత రెండో స్థానంలో నిలిచారంటారు. జిల్లాల్లో ఏ బదిలీ జరగాలన్నా, నియోజకవర్గాల్లో కీలక నిర్ణయం అమలు కావాలన్నా సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి అవసరం. నాటి ముఖ్యమంత్రి జగన్ సజ్జలకు ఫుల్లు పవర్ ఇవ్వడంతో ఆయన ఇక ఐదేళ్ల పాటు వెనుదిరిగి చూడలేదు. ఇటు పార్టీ వ్యవహారాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను కూడా చక్కబెట్టేవారు కానీ వైసీపీ ఓటమి పాలయిన తర్వాత నాయకులు అందరూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు వేలెత్తి చూపారు. ఓటమి తర్వాత జగన్ కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం లేకుండా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జరుగుతున్న వివిధ సమావేశాలకు, నేతలతో భేటీకి కూడా సజ్జల దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని వైసీపీ సోషల్ మీడియా వింగ్ నుంచి తప్పించినట్లు వార్తలు బయటకు వచ్చాయి. దీంతో పాటు నేతల మధ్య సమన్వయం కుదరాలంటే నేరుగా తానే కలసి వారితో చర్చించడం మంచిదన్న అభిప్రాయానికి వచ్చిన జగన్ సజ్జల రామకృష్ణారెడ్డిని దూరం పెట్టారంటున్నారు అందుకే ఆయన బెజవాడ నుంచి బయలుదేరి హైదరాబాద్ కు చేరుకున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో పాటు సజ్జల రామకృష్ణారెడ్డిపై కూటమి ప్రభుత్వం గుర్రుగా ఉంది. ఐదేళ్ల పాటు హోం శాఖను తన చేతిలో ఉంచుకుని టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారన్న ఆరోపణలు అప్పుడే టీడీపీ నేతలు చేశారు. దీంతో సజ్జల కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా టార్గెట్ అవుతారని భావించి సజ్జల రామకృష్ణారెడ్డిని కొంత కాలం పార్టీకి దూరంగా ఉండాలని చెప్పినట్లు తెలిసింది. అందుకే ఆయన ఎక్కువ సమయం విజయవాడలో కాకుండా హైదరాబాద్ లోనే గడుపుతున్నారని తెలిసింది. తన కుటుంబాన్ని కూడా హైదరాబాద్ కు షిఫ్ట్ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు మాత్రం ఆయన వచ్చి వెళుతున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డిపై త్వరలో కేసులు నమోదయ్యే అవకాశముందని భావించి ఆయన కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది. నాడు అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఆదేశాల మేరకు సజ్జల రామకృష్ణారెడ్డి పనిచేసినప్పటికీ, జగన్ ఇచ్చిన సూచనలను అమలు చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంతో పాటు సొంత పార్టీలోనూ ఆయనపై వ్యతిరేకత తీవ్రంగా ఉంది. ఇటు కార్యకర్తల్లోనూ కొంత ఆయనపై అసహనం వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కొద్ది రోజుల పాటు దూరంగా ఉండాలని సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించుకున్నారని పార్టీ నేతలే చెబుతున్నారు. దీంతో పాటు జగన్ కూడా ఎక్కువగా బెంగళూరులో ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలు పెద్దగా లేకపోవడంతో తనకు పనిలేదని భావించిన సజ్జల రామకృష్ణారెడ్డి హైదరాబాద్ కు పయనమయ్యారని అంటున్నారు.

# వేరే లెవెల్‌లోకి పిఠాపురం నియోజకవర్గం

**కాకినాడ :** మూడు నెలల కింది వరకు ఓ లెక్క. ఇప్పుడు ఇంకో లెక్క. ఇప్పుడు పిఠాపురం అందరి పురం అయిపోయింది. మెగా కుటుంబమే కాదు.. సినీ ఆరిస్టులు, పవన్ కల్యాణ్ అభిమానులు అందరూ.. తమది పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకొంటున్నారు. ఏపీలో 175 నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే.. పిఠాపురం సెగ్మెంట్ మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అయిపోయింది. కారణం జనసేనాని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటమే. ఎన్నికలకు ముందు వరకు అన్ని నియోజకవర్గాలలాగే పిఠాపురం కూడా ఓ సెగ్మెంట్. ఇప్పుడు పిఠాపురం సినీ, పొలిటికల్ హబ్‌గా మారుతోంది.ఏపీలో పవన్ సొంత నియోజకవర్గం ఏది అంటే.. ఆయనకు కూడా అది బిగ్ క్వశ్చన్‌గానే ఉండేది. తాను అందరివాడిగా ఉండాలని అనుకుంటానని చెప్పేవారు పవన్. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదని చెప్పుకొచ్చేవారు. అయితే ఇప్పుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అయిపోయింది. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. పవన్ కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకున్నా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. అక్కడ ఇల్లు కూడా తీసుకున్నారు.పవన్ సోదరుడు నాగబాబు పిఠాపురం నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా లేకున్నా నాగబాబు మాత్రం జన సైనికులకు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు దక్కిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటికి వచ్చింది. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ పిఠాపురంలో అపోలో హాస్పిటల్‌ను నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం అవసరమైన భూమి కోసం సెర్చ్ చేస్తున్నట్లు టాక్. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యంలో భాగం కావడంతో.. త్వరలోనే పిఠాపురంలో తమ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తారని తెలుస్తోంది.మెగా కుటుంబంలో చాలా మంది హీరోలు ఉన్నారు. వారంతా కూడా తమకు తోచినట్లుగా పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమా అని పిఠాపురంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. పవన్ మీద అభిమానంతో చాలామంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి భూములు కొని తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి తన మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారని అంటున్నారు.ఎన్నికల్లో చెప్పినట్లుగానే పిఠాపురం నియోజకవర్గాన్ని.. ఏపీలోనే వేరే లెవల్‌కు తీసుకెళ్తున్నారు పవన్. రాజకీయ జీవితంలో కొనసాగినంత కాలం పవన్ పిఠాపురం నుంచే పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిధులతో పిఠాపురం రూపురేఖలు మార్చేందుకు పవన్ ప్లాన్ చేస్తున్నట్లు జనసైనికులు చెప్తున్నారు.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది

ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యూటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి.

ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.






## చీరలో మిల్కీ బ్యూటీ
# గ్లామర్ బ్లాస్ట్

స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ‘అల్లుడు శీను’ చిత్రంలోని “లబ్బర్ బొమ్మ” పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత “జై లవకుశ”, “గని”, “స్పీడున్నోడు” వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ “జైలర్” సినిమాలోని “నువ్వు కావాలయ్యా” పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో “ఆజ్ కా రాత్” అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన ‘స్త్రీ’ మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది.

ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# ‘విశ్వంభర’ పోస్టర్ వచ్చేసింది

పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ ‘విశ్వంభర’. ‘బింబిసార’ విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.





## మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్..!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు ఆయన ఏం మాట్లాడతాడో అని ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి ఆయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ లో తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్ ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి ఆలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై ఆయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.

# రికార్డుల మోత మోగిస్తున్న క్రైమ్ థ్రిల్లర్..



ఓటీటీల్లో క్రైమ్ థ్రిల్లర్ జానర్ మూవీస్‌కు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ క్రమంలోనే తమిళ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి నటించిన మహారాజా మూవీ రికార్డులు సృష్టిస్తుంది. అతని కేరీర్లో 50 వ సినిమాగా వచ్చిన ఈ మూవీ థియేటర్లలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆ తర్వాత ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చి రికార్డులను క్రియేట్ చేస్తూనే ఉంది. 2024 ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఎక్కువ మంది చూసిన ఇండియన్ సినిమాగా విజయ్ సేతుపతి నటించిన మహారాజా నిలిచింది. నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయి వారాలు అవుతున్నా ఇప్పటికీ టాప్ 10 ట్రెండింగ్ మూవీస్‌లో ఉంది. అది కూడా 8 దేశాల్లో ఉండటం మరో ఘనత. 2024 నెట్‌ఫ్లిక్స్‌లో రికార్డ్ క్రియేట్ చేసిన క్రూ, లాపతా లేడీస్, సినిమాలను వెనక్కి నెట్టి మహారాజా ముందుకు దూసుకొచ్చాడు. ఇప్పటి వరకూ ఈ సినిమాకి 1.86 కోట్ల వ్యూస్ వచ్చాయి. దీనికి ముందు క్రూ మూవీకి 1.79 వ్యూస్ రాగా, లాపతా లేడీస్‌కు 1.71 కోట్లు వ్యూస్ వచ్చాయి. ఈ రెండు సినిమాలు కూడా థియేటర్లలో రికార్డులు కొల్లగొట్టాయి. అయితే ఇప్పుడు అలాంటి సినిమాలను విజయ్ సేతుపతి మహారాజాతో వెనక్కి నెట్టాడు. ఈ సిమాలో అతనితోపాటు బాలివుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్చప్, భారతీరాజా, అభిరామ్, మోహన్ దాస్ తదితరులు నటించారు. ఈ సినిమాకు కాంతారా ఫేమ్ అజనీస్ లోకనాథ్ సంగీతాన్ని అందించాడు. మహారాజా ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సాధారణ బార్బర్‌గా నటించాడు. ఓ సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లో చొరబడి తమ జీవితాల్లో ఎంతో ముఖ్యమైన లక్ష్మిని ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాడు మహారాజా. అసలు ఆ లక్ష్మి అన్నది సినిమాలో పెద్ద ట్విస్ట్‌గా ఉంటుంది. కథ మొత్తం దాని చుట్టూ తిరుగుతూ సస్పెన్స్‌లతో మైండ్ బ్లాక్ చేస్తుంది. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీని ప్రేక్షకులు ఊహకందని విధంగా ట్విస్టుల మీద ట్విస్టులతో డైరెక్టర్ రూపొందించాడు. సినిమా స్టార్టింగ్ నుంచి చివరి వరకు ప్రతి సీన్ ఎంతో ఉత్కంఠ రేపుతోంది. ఇది తెలిసిన స్టోరియే అనుకొనే లేపో ట్విస్టులతో పిచ్చెక్కిస్తుంది. ఇది సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్ పాయింట్. దీని కారణంగానే థియేటర్‌తో పాటు ఓటీటీల్లో దూసుకుపోతుంది. ఈ సినిమాలో విలన్‌గా బాలివుడ్ డైరెక్టర్ నటించడం ప్రధాన బలం. ఆయన విజయ్ సేతుపతితో పోటీపడి నటించాడు. ఓ చిన్న మిస్ అండర్ స్టాండింగ్ జీవితాలను ఎలా మారుస్తుంది అనేది ఈ సినిమాలో చూడొచ్చు.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.